# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి




2లో...




2 లో..

ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం అటకెక్కుతుంది

అధికారుల పర్యవేక్షణ కరువు

నిరంతర తనిఖీలు లేక విచ్చలవిడిగా కల్తీలు

# కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** ఫాస్ట్‌ఫుడ్ భోజనం పొట్టకు చేటు..! పొగలు కక్కే చికెన్ ముక్కలు, పిజ్జాలు, బర్గర్లు నోరూరిస్తుంటే .. ఇంటి భోజనంతో సరిపెట్టుకోవడం ఎవరితరం.? అయితే ఇలాంటి ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం కూడా అంతే ఫాస్ట్‌గా అటకెక్కుతుందని తస్మాత్ జాగ్రత్త అని వైద్యులు అంటున్నారు. ఉప్పు, పప్పు, పాలు, పిండి, చికెన్.. కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుంది ప్రస్తుత పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు చేస్తున్న కల్తీతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. నకిలీ, కల్తీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలంగా లేక కొంతమంది వ్యాపారులు యధేచ్ఛగా చేస్తున్న కల్తీల వలన ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆహార పదార్థాల కల్తీలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పట్టణాలలోనే కాకుండా గ్రామాలలోకూడా విచ్చ లవిడిగా పుట్టుకొస్తున్నాయి.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి



2వ పేజీలో...

- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత సెక్టార్ ఆఫీసర్‌లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్‌లకు ఉందని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ ఆఫీసర్‌లు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ పరిధిలో పోలింగ్ స్టేషన్ల అధికారులకు గైడింగ్ ఫోర్స్ సెక్టార్ అధికారులు చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేయాలని అన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అప్పన్నపేట గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

2లో...



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించి తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వైద్య సేవలను విస్తృతపరచాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.లలితాదేవి



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త : శనివారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తి దవాఖానాల యొక్క ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్వైజరీ సిబ్బందికి సమీక్ష, సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.లలితాదేవి కరీంనగర్ నిర్వహించడం జరిగింది.

2 లో..

# కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**- 13వ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె**

**- రోజురోజుకు ఉధృతం చేస్తున్న పోరాటం**

**- కనీస వేతనం 26 వేలకు డిమాండ్**

**- పదవీ విరమణ టీచర్‌కు 10 లక్షలు, హెల్పర్‌కు 5 లక్షలు ఇవ్వాలి**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** తమ డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక ఆందోళన కొనసాగుతోంది. డిమాండ్‌ల సాదనే లక్ష్యంగా గత 13 రోజులుగా విధులు బహిష్కరించి అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మె నిర్వహిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట సిఐటియూ, ఎఐటియూసీల ఆద్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ నెల 11 నుంచి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి టీచర్‌లు, హెల్పర్‌లు ఆందోళన బాట పట్టారు. అంగన్‌వాడీ టీచర్ల వేతనం పెంచడంతో పాటు తమ ప్రదాన సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలను చేపట్టారు. మండల, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రంలో వివిద రూపాల్లో ఆందోళన కొనసాగిస్తున్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారగా టీచర్లను, హెల్పర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీలు సైతం మద్దతు ఇచ్చాయి. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పదవీ విరమణ ప్యాకేజీ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు పూర్తి విరుద్ధంగా ఉందని ఆరోపిస్తున్నారు. కలెక్టరేట్ ముట్టడి, మోకాళ్లపై నిరసన, ర్యాలీలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. జిల్లాలో సుమారు అంగన్‌వాడీలు, హెల్పర్‌లు 1050 మంది సమ్మెలో పాల్గొంటుండగా మరో 150 మంది సమ్మెలో పాల్గొనడం లేదు. అంగన్‌వాడీ టీచర్లకు 26 వేల రూపాయల కనీసం వేతనం చెల్లించాలని, పదవీ విరమణ వయసు 60 సంవత్సరాలకు కుదించాలని, పదవీ విరమణ పొందిన టీచర్‌కు 10 లక్షల రూపాయలు, హెల్పర్‌కు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మంట్ నాటికి తీసుకునే వేతనంలో సగం వరకు పించన్‌గా ఇవ్వాలని, సీనియారిటి ఆదారంగా వేతనాలు పెంపుతో పాటు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఐసిడిఎస్ పథకానికి నిధులు పెంచి మరింత బలోపేతం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కేంద్రాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. సమ్మెతో గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం నిలిచిపోయింది. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగుతదని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లు హెచ్చరించారు. కాగా జిల్లాలో ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టడంతో వ్యతిరేకత



వ్యక్తమవుతోంది. కేంద్రాల తాళాలు పగులగొట్టి గ్రామ సమాఖ్య, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు పలు కేంద్రాల నిర్వహణ తాత్కలికంగా బాద్యతలు అప్పగించినప్పటికి పెద్దగా పలితం ఉండడం లేదు. కేంద్రాల బాద్యతలు చేపట్టేందుకు ఎవరు సుముఖంగా లేకపోవడంతో అధికారులు ఒత్తిడి తెచ్చి అప్పగిస్తున్నారు.

**తమ సమస్యలను పరిష్కరించేవరకు ఆందోళన**

**- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు చందన**



తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. టీచర్లు, హెల్పర్ల డిమాండ్‌లను నెరవేర్చేవరకు ఆందోళన కొనసాగిస్తాం. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, రిటైర్మంట్ పొందిన టీచర్‌కు 10 లక్షలు, హెల్పర్‌కు 5 లక్షలు చెల్లించాలి. గత 13 రోజులుగా కేంద్రాలు బంద్ చేసి ఆందోళన సాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన వెంటనే అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

**13 రోజులుగా సమ్మె చేస్తున్నాం - అంగన్‌వాడీ టీచర్ వాణి**



గత 13 రోజులుగా తమ న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నాం. రెండు రోజుల క్రితం మంత్రి సత్యవతి రాథోడ్ చర్చలకు పిలుస్తున్నట్లు ప్రకటించి తొత్తులుగా ఉన్న యూనియన్ నాయకులను పిలిచారు. కడుపు తిప్పలు కోసం ఆందోళన చేస్తున్నాం. న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. సమ్మెలో ఉన్న మమ్మల్ని అధికారులు వేదింపులకు గురి చేస్తున్నారు.

# వైద్య సేవలను విస్తృతపరచాలి

**మొదటి పేజి తురువాయి..**

ఈ సమీక్ష సమావేశంలో ల్యాబ్ టెక్నిషన్స్‌ను ప్రతి రోజు 50 శాంపిల్స్ ఇందులో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కోసం జ్వర పీడితుల నుండి కనీసం 05 శాంపిల్స్ ఎలిసా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కోసం సేకరించి, టి హాబ్‌కి పంపించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజుల 15 శాంపిల్స్ సేకరించి, పరీక్ష నిర్వహించాలని, గర్భిణీల నమోదు వ్యాధినిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ పెంపొందించడానికి జిల్లాలోని సూపర్వైజర్ సిబ్బంది కృషి చేయాలని, అదేవిధంగా వ్యాధులపైన అంగన్వాడీ కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేని పాటించి, దోమలు విచారణ కోసం కృషి చేయాలని డాక్టర్ కే.లలితాదేవి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ సాజిదా అతహరి డిఐఓ, డాక్టర్ వినీత పీఓ ఎంసీహెచ్, డాక్టర్ జ్యోతి ఎపిడమలజిస్ట్, సిహెచ్.రంగా రెడ్డి డెమో, ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**మొదటి పేజి తురువాయి..**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చొప్పదండి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై చోప్పదండి ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గ పరిధిలో పరిపాలన అనుమతులు పొంది, టెండరన పనులు పూర్తిచేసుకున్న, టెండర్ చేయవలసిన వివిధ అభివృద్ధి పనులను గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకుని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వడగల్ల వానతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వ నష్టపరిహారాన్ని మంజూరు చేసిందని, త్వరలోనే అవి రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్‌ఓ పవన్‌కుమార్, ఎల్‌ఏ, ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సదానందం, డిఆర్డిఓ శ్రీలత, సిపిఓ కొమురయ్య, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంపీడీఓలు, తహసిల్దార్‌లు పాల్గొన్నారు.

# కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు

**మొదటి పేజి తురువాయి..**

ముఖ్యంగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల యజమానుల నిర్వాకంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలకేంద్రంలో, ప్రధాన కూడళ్లలో, జనావాసాలు ఉండే ప్రదేశాలలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎల్ ఆకారంలో ఉండే ఒక పొగగొట్టాన్ని ప్రధాన రోడ్డువైపు మళ్లించారు. ఫాస్ట్‌ఫుడ్‌లో వాడే వివిధ రకాలైన రసాయన పదార్థాలు, పానీయాలను ఒక పాత్రలో పోసి వేడి చేయడం ద్వారా వెలువడే దట్టమైన ఆవిరి పొగను రోడ్లపైకి వదలడం వలన చుట్టుపక్కల ఉండే ప్రజలకు శ్వాస అందక అస్వస్థతకు గురవుతున్నారని పలువురు ఫుడ్ పర్యవేక్షణ అధికారులపై ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. ఫుడ్ ఇన్‌సె ్పకర్లు నిరంతరం తనిఖీలు నిర్వహించకపోతే కల్తీ ఫుడ్ తిని ప్రజలు అనారోగ్యానికి పాల్పడే పరిస్థితి దాపురిస్తుందని ప్రజలుమనోవేదన చెందుతున్నారు. తేలికగా జీర్ణమై శోషణ చెంది శక్తిని అందించే ఆరోగ్యకరమైన పౌష్టికాహారం, ఇంటిలో వంట అలాంటిదే... మేలు రకం వంట నూనెలు, తాజా కూరగాయలు, శుభ్రమైన వంటగదిలో వండిన వంటకాలు ఆరోగ్యకరమైనవి. కానీ హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో పరిస్తితి ఇందుకు విరుద్ధం. పదే పదే ఒకే నూనెలో వేయించడ ం, నిల్వ చేసిన కూరగాయలు, మాంసం వాడటం, కృత్రిమ రుచులు జోడించడం, ఫ్రాన్సెస్‌ఫుడ్ వాడకం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. అలాగే ఛీజ్, బటర్, మయోనీస్, కెచప్స్, సోయాసాస్, అజిసమోసోలాంటి రుచిని పెంచే పదార్థాలు వాడడం, చక్కెర ఎక్కువగా ఉండే శీతల పానీయాలను ఆహారానికి జత చేయడం ఫాస్ట్‌ఫుడ్‌లో భాగం. ఇవన్నీ ఆరోగ్యానికి, మరీ ముఖ్యంగా జీర్ణ వ్య వస్థకు చేటు చేసేవే. ఇలాంటి ఆహారంతో పలు రకాల జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. పొట్ట ఉబ్బరం, నొప్పి, విరోచనాలు, వాంతులు ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడని న్ని సమస్యలు. అయితే ఇవన్నీ ఏదో ఒక సందర్భంలో ప్రతి ఒక్కరినీ వేధించేవే అయినా..నిర్లక్ష్యం చేస్తే తిరిగి సరి దిద్దలేనిశాశ్వత సమస ్యగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి జీర్ణ సంబంధ సమస్యలపై ఓ కన్నేసి ఉంచాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

**మొదటి పేజి తురువాయి..**

తమ పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్,ఎలక్ట్రిసిటి, త్రాగు నీరు,రన్నింగ్ వాటర్‌తో కూడిన మరుగుదొడ్డు వంటి కనిస మౌళిక వసతుల వివరాలను వెంటనే అధికారులు అందించాలని అన్నారు. ఏమైన లోటు పాట్లు ఉంటే వాటిని వచ్చే రెండు రోజులలో ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలను తరుచు సెక్టార్ అపీసర్లు తనీఖి చేయాలని అన్నారు. ఎస్సి,ఎస్టి కాలనీలలో సమస్యత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జీరో వల్న రెబిలిటి లక్ష్యంగా పని చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వారం రోజుల్లో ట్రైనింగ్ కార్యక్రమాలు పూర్తి చేసి మెటిరియల్‌ను అందజేస్తామని అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామ్యం భారతదేశమని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. సెక్టర్ అధికారులు పోలీసు అధికారులు క్షేత్ర స్థాయిలో తరుచుగా పర్యటన చేస్తూ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అంతా ఎన్నికల సంఘం నియంత్రణ,పర్యవేక్షణ,క్రమశిక్షణకు లోబడి పని చేయాలని





సూచించారు.ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు తమ విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్డివో అనంద్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలి

**మొదటి పేజి తురువాయి..**

నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం నిర్విరామంగా కృషి చేయాలని, ప్రభుత్వం తరుపున అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పడంతో జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వినూత్న రీతిలో విద్యా బోధన చేస్తూ విద్యార్థుల విద్యా ప్రమాదాలు పెరిగే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజు కొంత సమయం విద్యార్థులకు కేటాయించి, వారిచే వివిధ రకాల వినోద కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ తరగతి గదులలో చెప్పే పాఠశాలను రికార్డ్ చేసి విద్యార్థులకు అందించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉన్నతి కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలపై శ్రద్ధ



వహించాలని, ఇంటి దగ్గర తప్పనిసరిగా కొంత సమయం చదువుకునేలా జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, పాఠశాలలోని టీచర్‌లతో స్టాఫ్ రూంలో సమావేశమై పాఠశాలలో అందిస్తున విద్యా ప్రమాణాలు, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెరుగైన విద్యా ప్రమాణాలు అందించేందుకు తీసుకుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, టీచర్లు, సంబంధిత అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# హుజురాబాద్‌లో విషాదం.. ఆర్టీసీ కార్మికనేత.. జె రవీందర్ కన్నుమూత

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో 25 సంవత్సరాల పాటు ఆర్టీసీ డ్రైవర్‌గా, కార్మిక సంఘం నేతగా ఎన్నో ఉద్యమాలలో పాల్గొని, తెలంగాణ సాధనలో ప్రత్యేక పోరాట ప్రతిభను కనబర్చిన జొన్నోజు (జె) రవీందర్ (55) శనివారం అనారోగ్యంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మృతి చెందాడు. రవీందర్ విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘాలలో అనేక భూమికలను పోషించాడు. జె రవీందర్ ఆర్టీసీ అంటేనే కరీంనగర్ ఆర్టీసీ రీజన్ పరిధిలో గుర్తింపు పొందిన హుజురాబాద్ పట్టణ సమీపాన ఉన్న నర్సింగపూర్ గ్రామవాసి ఆయన మృతి పట్ల జెపిసి నేతలు ఆవునూరి సమ్మయ్య, డిటిఎఫ్ ఈశ్వర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, మర్రి వెంకటస్వామితో పాటు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు, ఆర్టీసీ కార్మికులు రవీందర్ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. నియోజకవర్గంలోని పలు ప్రజాసంఘాలు, రాజీకయ పార్టీల నాయకులు జె రవీందర్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన మృతితో హుజురాబాద్‌తో పాటు జిల్లాలోని అనేక ఆర్టీసీ డిపోలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## ఆదర్శ రైతు, ఉప సర్పంచ్ చొక్కారావు గుండెపోటుతో మృతి..

### సర్సిపల్లి ఆదర్శ రైతు చొక్కారావు గుండెపోటుతో ఆకస్మిక మృతి..



హుజురాబాద్ పాత తాలుకా పరిధిలోనే గొప్ప ఆదర్శ రైతుగా, పాడి ఆవుల పెంపకందారుగా ఎంతో గుర్తింపు పొందిన సిర్సపల్లి గ్రామ సర్పంచ్ చొక్కారావు (57) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. సీడ్ వరి వంగడాలు, శాస్త్రీయ పరిశోధనల ద్వారా వచ్చిన వరి వంగడాలను అనేక గ్రామాలకు పరిచయం చేసి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా 30 సంవత్సరాల పాటు కృషి చేసి, పాల ఉత్పత్తులను జెర్సీ ఆవుల పెంపకం ద్వారా హుజురాబాద్ ప్రాంతానికి పరిచయం చేసిన గ్రామ ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. అందరితో ఆత్మీయంగా ఉండే చొక్కారావు గుండెపోటుతో మృతి చెందడం పట్ల సిర్సపల్లి, హుజురాబాద్‌లో విషాదచాయలు అలుముకున్నాయి.

# పరిశుభ్రతపై ఎన్ఎస్ఎస్ వాలీంటర్ల ప్రతిజ్ఞ

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని శాతవాహన యూనివర్సిటి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.శ్రీవాణి ఆదేశాల మేరకు మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంపై కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి , అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్య సమక్షంలో శనివారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, భోదన, భోదనేతర సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అంగ్ల సహాయ ఆచార్యులు బిల్ల రాజేంధర్, లెకచరర్లు మనోజ్‌కుమార్, గట్టయ్య, గణేష్, అంజయ్య, భోదనేతర సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై మంత్రి చేసిన అనుచిత వాఖ్యలు ఖండిస్తున్నాం

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**

శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులపై మంత్రి సత్యవతి రాథోడ్‌చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను చర్చలకు పిలిచి ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారాని మండిపడ్డారు. అంగన్‌వాడీల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారించాలని లేని పక్షంలో సమ్మె ఇలాగే కొనసాగుతుందని సమ్మె విరమించమని కళ్ళబొల్లి మాటలు చెప్పవద్దని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయపరమైన అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కారించాలని అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, రిటైర్మెంట్స్,బెనిఫెట్స్ వేతనంలో సగం పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

## పలు వినాయక మండపాలను దర్శించుకున్న సర్పంచ్

**రామగిరి–ప్రభాతవార్త**

గ్రామంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ అన్నారు.మండలంలోని నాగేపల్లి గ్రామంలో పలు వినాయక మండపాలను గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాల కమిటి నిర్వాహకుల ఆహ్వానం మేరకు వివిధ వార్డులలో మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని ప్రతిమలను దర్శించుకున్నారు.ఈ సంధర్భంగా ఏ బ్లాక్,సి బ్లాక్ లోని గణనాథున్ని దర్శించుకుని అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయకమిటి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో నిర్వహించిన ప్రత్యేక కుంకుమ పూజలు,అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ గ్రామ అద్యక్షుడు గద్దల శంకర్,ఉప సర్పంచ్ అనిల్,ఆలయ కమిటి చైర్మన్ వేగోళపు శ్రీనివాస్,కమిటి సభ్యులు కొండవేన ప్రబాకర్,మాచిడి లచ్చున్న,వేగోళపు కాంత్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొనసాగుతున్న వినాయక నవరాత్రులు

**మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :**




మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని పలు వార్డులలో, ఆలయాల్లో నెలకొల్పిన వినాయక మండపాలలో ఉదయం, సాయంత్రం వేళలలో పురోహితులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేస్తున్నారు. ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహిస్తు భజన కార్యక్రమాలు చేపట్టారు. కాగా పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ గౌవరావధ్యక్షుడు కోట సుమన్, సంఘ అధ్యక్షుడు మైలారపు రాంబాబుల సమక్షంలో వెండి వినాయకునికి 10 క్వింటాల్‌కు పైగా శర్కరాభిషేకం, అష్టోత్తరత సువర్ణ పుష్పార్చన, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని బంటుపేట యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ దంపతులు వినాయకుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, బంటుసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వివిధ రూపాల్లో గణనాథులు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**





జగిత్యాల పట్టణంలో భక్తి శ్రద్ధలతో గణపతులను పూజిస్తున్నారు.బైపాస్‌రోడ్డులో గోల్డెన్ యూత్ వారు 40 ఫీట్స్ గణపతిని నిలబెట్టారు.అలాగే మొచిబజార్,రాంబజార్,బీట్ చౌరస్తా,మార్కాండేయ వీధిలలో మహాలక్ష్మినగర్ అనేక చోట్లలో వివిధ రూపాల్లో గణపతులను నెలకొల్పారు.శనివారం గణేష్ మండపాల దగ్గర సుహాసినీలచే కుంకుమ పూజలు జరిపించారు.అలాగే మండపం నిర్వాహకులచే అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## మల్యాలలో దొంగతనం

**- బంగారు ఆభరణాల చోరీ**

**చందుర్తి, ప్రభాతవార్త.**




చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పెద్దమ్మ పల్లె కాలనీకి చెందిన దేశెట్టి రాజయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం చొరబడి 7 తులాల బంగారు ఆభరణాలను అపహరించారు. రాజయ్య వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వేములవాడకు వెళ్లగా, ఇది గమనించిన దొంగలు ఇంట్లో చొరబడి నల్ల పూసల దండ, నెక్లెస్‌ను అపహరించారు. బంగారం విలువ 7 తులాల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికి చందుర్తి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించారు. డాగ్ స్క్వాడ్ ద్వారా పోలీసులు పరిశోధన చేపట్టారు. చూసిన వారే ఈ దొంగతనానికి పాల్పడి ఉండవచ్చునని గ్రామస్తులు తెలిపారు. ఇది ఇలా ఉండగా, గత వారం రోజుల క్రితం గోస్కులపల్లె గ్రామంలో కూడా పట్టపగలే రెండు ఇండ్లలో దొంగతనం జరిగింది.

## పొలంలోకి దూసుకెళ్లిన కారు

**- తప్పిన ప్రమాదం**

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం మూడపల్లి–మరిగడ్డ గ్రామాల మధ్య ఎర్టిగా కారు అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లింది. వేములవాడ అర్బన్ మండల ఎంపిపి భర్త బూర బాబుకు చెందిన వాహనంగా గుర్తించారు. కోరుట్ల నుంచి వేములవాడకు వెళ్తుండగా, ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం కాలేదు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించారు.

## జూలపల్లి లో పిడిఎస్ బియ్యం పట్టివేత

**జూలపల్లి,ప్రభాతవార్త :**



పిడిఎస్ బియ్యం పట్టివేత,ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో జూలప్లి ఎస్సై వెంకటకృష్ణ నమ్మ దగిన సమాచారం మేరకు జూలపల్లి గ్రామానికి చెందిన కొంజర్ల మహేష్ ఇంటి వద్ద ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని,పౌరసరపరాల శాఖ డిటిఎస్ సెబీకి అప్పగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రమేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి తీవ్ర గాయాలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



కొడిమ్యాల మండలం గోపాలపేట–ఆరేపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద శనివారం ప్రమాదం జరిగింది. పూడురు గ్రామానికి చెందిన సమ్మయ్య కుటుంబ కలహాలతో మనస్థాపానికి గుర్రై,వేగంగా వస్తున్న రైలుకు చేతి పెట్టగా ఢీకొంది.ఈ ఘటనతో అతని చేయి భుజం వరకు తెగిపడగా కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు 108కి సమాచారం ఇవ్వగా చికిత్స నిమిత్తం కరీం నగర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# బతుకమ్మ కుంట, హైమస్ లైట్స్ ఏర్పాటుకై భూమిపూజ

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండలంలోని కలిగోట గ్రామంలో ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు రూ. లక్ష 25వేలతో హైమస్ లైట్స్, రూ. 2లక్షలతో బతుకమ్మ కుంట ఏర్పాటుకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావులు మాట్లాడుతూ రానున్న బతుకమ్మ పండగ దృష్ట్యా మహిళలు బతుకమ్మను నిమజ్జనం కోసం ఈ బతుకమ్మ కుంట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దరావత్ సరోజసీతారాం, ఎంపీటీసీ గంగ దేవేంద్ర, ఉప సర్పంచ్ మార్కెం రాజేశం, కార్యదర్శి రాజశేఖర్, అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు రాజేశం, నరేష్, మల్లేష్, నరేందర్, మహేష్, సాయిరాం, వెంకటేష్, మునీర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అందరిని ఆప్యాయంగా పలకరించే బషీర్ బాబాయ్ ఇకలేరు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది బషీర్ భాయ్ అకాల మరణంతో గ్రామంలో అందరిని కలవరపరిచింది. గ్రామంలో అందరిని అప్యాయంగా పలకరించే బషీర్ భాయ్ మనందరి నుంచి దూరమవడం చాలా బాధకరమని, దాదాపు 30 సంవత్సరాల క్రిందటి నా బాల్యం గుర్తొస్తోంది. కొలనూర్ మసీద్ ఎదురుగా ఉన్న ఇంట్లో పెద్ద సైకిళ్ళు, చిన్న సైకిళ్ళు 1 గంటకు ఒక్క రూపాయికి చొప్పున కిరాయికి ఇస్తూ ఎంతో మందిని సైకిళ్ళు నేర్చుకొనే విధంగా కృషి చేసి అలాగే రవాణా సౌకర్యాలు లేని అకాలంలో సైకిళ్ళు కిరాయి ఇస్తూ వారి రాకపోకలకు సేవలందించిన, మారుతున్న పరిణామ కాలంలో గ్రామ పంచాయతీలో సిబ్బందిగా పని చేస్తూ ఉత్తమమైన సేవలు అందించిన బషీర్ భాయ్ అకాల మరణం గ్రామానికి తీరని లోటు అని పలువురు గ్రామస్థులు, నాయకులు తీరని లోటు అని పలువురు గ్రామస్థులు, నాయకులు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అల్లా బషీర్ భాయ్‌కి మగ్ఫ్ రత్ ఫరమాయ్ జన్ త్ మె అలా ముఖామ్ అలాఫ్రుమ్ అవ్ర ఉన్ కె గహార్ వాలు కొ సబరె జమల్ అతాఫ్రుమ్... అమీన్

# ఆకట్టుకున్న రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని పీబీ గార్డెన్స్‌లో రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో తృతీయ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిచిన స్వాగతోత్సవ వేడుకలు ఉద్భవ్-2023ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా తహశీల్దార్ ఇట్యాల కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో అందరూ గర్వపడేలా చదుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతాగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, పలు కళాశాలల, పాఠశాలల నిర్వాహకులు ఆకుల రాజేష్, ఎంఏ. బారీ, సకినాల రాజు, బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంబేడ్కర్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లోని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా, కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు ప్రారంభించారు. ముందుగా వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది రోజుల భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే గణేష్ పండుగ దేశమంతా భక్తులను సంఘటితం చేస్తుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాల గంగాధర్‌తిలక్ గణేష్ ఉత్సవాలు మొదలుపెట్టి ఉద్యమాన్ని లేపారని, ఆ సంప్రదాయం ఇప్పటిదాకా కూడా యువత పాటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జూమ్ మీటింగ్‌లో కోరుట్ల ఆర్టీసీ ఉద్యోగులు

**కోరుట్ల, ప్రభాతవార్త**



టీఎస్ ఆర్టీసీ ఎండి. సజ్జానార్ కోరుట్ల ఆర్టీసీ ఉద్యోగులతో ఉదయం 6గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు రెండ్ సెషన్‌ల జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జానార్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వం విలీనం అయినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కండక్టర్, డ్రైవర్, మెకానిక్, అధికారులకు ప్రమాదాల నివారణ, సెల్‌ఫోన్ డ్రైవింగ్ నివారణ, ప్రయాణికుల పట్ల మర్యాద వంటి అంశాలపై పలు సూచనలిచ్చారు. టీఆఎస్ ఆర్టీసీ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ మాధురి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణపయ్యకు ఘనమైన పూజలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శనివారం మండలపాల్లో స్వామీ వారికి భక్తులు ప్రత్యేకపూజలునిర్వహించారు. అష్టమి తిథి సందర్భంగా చండీహోమాలు నిర్వహించారు. హోమాల్లో దంపతులు పాల్గొన్నారు అనంతరం గణపతి మండపాల్లో అన్నదానం చేశారు. అల్గూనూర్ అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## వినాయక నవరాత్రోత్సవాలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా సింహగర్జున యూత్ మండపం వద్ద ఎంపీపీ తోట నారాయణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలిగారెడ్డి, కార్యదర్శి నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు గంగారెడ్డి, గంగాధర్, గంగారం యూత్ సభ్యులు. భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హాయ్ సేవా

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ కల్లూర్‌రోడ్ పాఠశాలలో స్వచ్ఛ హాయ్ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛ ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు చేస్తామని, బహిరంగ మలమూత్ర విసర్జనకు పాల్పడనని తనతో పాటూ తన చుట్టు ఉన్న వారికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, ఉపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**కోరుట్ల, ప్రభాతవార్త**



శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులపై మంత్రి సత్యపతి రాథోడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఏఐటీయూసీ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ సమ్మె చేసిన అంగన్‌వాడీలను చర్యలని పిలిచి ఈ ప్రభుత్వం కాల యాపన చేస్తున్నారన్నారు. అంగన్ వాడీ డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే సమ్మె కొనసాగిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయపరమైన డిమాండ్స్‌ను అంగన్‌వాడీల ప్రమాద బీమా సౌకర్యం, కనీస వేతనం రూ. 26వేలు, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ వేతనం సగం పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# రాజ్యాంగ రక్షణలో వెనుకడుగే లేదు

**- మహిళా రిజర్వేషన్లో ఎవరు వాటా ఎంతా..?**

**- ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్**


జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన రాజ్యాంగ రక్షణకై వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, మహిళా బిల్లును స్వాగతిస్తున్నామని కానీ రిజర్వేషన్లలో ఎవరి వాటా ఎంతనో తేల్చాలని తెలం గాణ ప్రజాసంఘాల జెఎసి, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఎవైఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గజ్జెల కాంతం మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల రక్షణకై నవంబర్ 4న భారీ ఎత్తున కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టిపిఎస్ జెఎసి, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర కార్యనిర్వాహక అధ్య క్షులు పేట భాస్కర్ మాట్లాడుతూ యువతకు అందాల్సి న సంక్షేమ ఫలాలను అందేలా ప్రశ్నించేందుకే ఈ భారీ బహిరంగను విజయవంతం చేసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు దుమాల రాజ్‌కుమార్, టిఎవైఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, జనసేన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ బెక్కెం జనార్ధన్, టిఎవైఎస్ జిల్లా నాయకులు కొడిపెల్లి సురేష్, మాతంగి లక్ష్మణ్, ఎనుగందుల మోహన్, బంగారు దీపక్, బాలరాజు, మునిగిరి లక్పతి, దూడ భూమయ్య, శనిగారపు రాజయ్య, పెద్దిరెడ్డి లక్ష్మణ్, రాజేష్, సంతోష్, ముదిగం లక్ష్మణ్, పాల్గొన్నారు.

# జగిత్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో శ్రీ మహా గణపతికి మహా ప్రసాదం, పుష్పార్చన

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :





వినాయకుని పూజ ఆచరించడం వలన సకల శుభాలు పొందుతామని, పలు అవరోధాలను అధిరోహించి ఘన విజయాలు సాధిస్తామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్. వి. నరేందర్‌రెడ్డి స్థానిక జగిత్యాలలోని కృష్ణానగర్, శివవీధిలో ఆల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిం చినటువంటి మహాగణపతి మహా నైవేద్యం, పుష్పార్చన కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు మహాగణపతికి పూజను ఆచరించి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాగణపతి తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీకాని, విభజనకు మారుపేరు అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ విధిగా నిత్యం గణపతి ఆరాధన చేయాలని చెప్పారు. గణపతి ఆరాధన వలన సకల శుభాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు పుష్కలంగా నిర్వహిస్తారని తద్వారా జీవకోటి సుభిక్షంగా జీవితాన్ని గడుపుతుందని తెలిపారు. శ్రీ మహాగణపతికి చాలా నామాలు ఉన్నాయని ప్రతి ఒక్క నామానికి ఒక ప్రత్యేకత ఉన్నదని కూడా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తద్వారా మహాగణపతి ఆశీస్సులు మనకు మన పరివారానికి అధికంగా ఉంటాయని తెలుపుతూ మహాగణపతికి చాలా రకాల పూజలు నిర్వహిస్తుం టారని ఆ పూజలో భాగంగా పాఠశాలలో స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యాలతో సుమారు 130 మందికి పైగా నైవేద్యాలను సమర్పించడం జరిగింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వివిధ రకాల పూజలను బ్రాహ్మణులచే విద్యార్థి లోకం శ్రేయో శ్రేయస్సుకై, సమాజ హితం కోసం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే నవరాత్రుల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు వివిధ హోమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. వేడుకలలో భాగంగా మండపంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీకాశీ విశ్వనాథుని అన్నపూర్ణదేవి విగ్రహం చాలా శుభయమనంగా అలంకరించారు. స్వామివారి అభిషేకం నిర్వహించి ఆభరణాలను సమర్పిం చడం జరిగింది. వేడుకలను పురస్కరించుకొని స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో వేదమంత్రాలు మధ్య అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు గల్లంతు

వెల్గటూర్, ప్రభాతవార్త :

జగిత్యాల నుండి వెల్గటూర్‌కి గత బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తుండగా తన బ్యాగు గల్లంతయిందని దానిలో విలువైన సర్టిఫికెట్లు ఉన్నాయని అవి ఎవరికైనా దొరికినచో తనకు అప్పగించాలని వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన సిరంగి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ రీత్యా ప్రతిరోజూ జగిత్యాలలో ఉద్యోగ భాధ్యతలు ముగించుకొని రాత్రి 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనానికి బ్యాగు తగిలించుకొని వస్తుండగా మార్గమధ్యలో వెల్గటూర్, వెంకటపూర్ గ్రామాల పరిసరాలలో బ్యాగు పడిపోయిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీనికోసం గత రెండు రోజులుగా పరిసర గ్రామాల్లో గాలిస్తున్న ఎలాంటి ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. బ్యాగులో ఆఫీస్ సంబంధించిన పేపర్స్, డిగ్రీ సర్టిఫికెట్లు ఉన్నాయని తెలిపారు. ఈ సర్టిఫికెట్లతో కూడిన బ్యాగు లభించిన వారు వెంటనే 9652404822 అనే మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేస్తే తగిన బహుమతిని అందజేస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా శాకాంబరీ అలంకరణ

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మిగణేష్ మందిరంలో వినాయక చవితి ఉత్సవాల్లో బాగంగా 6వ రోజు సందర్భంగా వినాయకుడికి శాకాంబరీ అలంకరణ జరిగింది. అన్ని రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలకరించడం జరిగింది. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం స్వాములకు, భక్తులకు అన్నదానం కార్యక్రమం జరిగింది. దేవస్థాన నిర్వాహితులు కోటగిరి శ్రవణ్, జిల్లా ప్రభాకర్, ఇతరులు మాట్లాడుతూ ఆదివారం రోజున స్వామి వారికి ప్రత్యేక పండ్ల రసాలతో అభిషేకంలో పాల్గొని ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమంలో విజయవంతం చేయగలరు.

# చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ మహారాజ్‌కి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించడం జరిగింది. అనంతరం కాషాయ ధ్వజం ఎగరవేసి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభిం చారు. గ్రామ సర్పంచ్ రాజ శేఖర్ రెడ్డి, ఎంపిటిసి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు గోపాల్‌రెడ్డి, తిరుపతిరావు, మనోజ్‌రెడ్డి, మహిపాల్, విజయ్‌కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, చందురెడ్డి, శివకుమార్, మల్లేశం, రమేష్, సాయిచరణ్, వెంకటేష్, అరుణ్, మహేష్, రాజు, గంగాధర్, అంజయ్య, శ్రీకాంత్, సాయికిరణ్, గణేష్, అనిల్, వెంకటేష్, సతీష్, రాజు, కళ్యాణ్, రాజు, అక్షయ్, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఓల్డ్ హైస్కూల్‌లో స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఓల్డ్ హైస్కూల్‌లో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు మాట్లాడుతూ పిల్లలకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం నిర్మూలన, దోమల నివారణ, మొక్కల పెంపకం, ఫ్రైడే డ్రైడే, వ్యక్తిగత పరిశుభ్రత, క్లీన్, జగిత్యాల గ్రీన్ జగిత్యాల మూవ్‌మెంట్ తదితర విషయాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్ధులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, చందు, కార్మికులు పాల్గొన్నారు.

## రేచపల్లిలో గణేశున్ని దర్శించుకున్న బిజెపి నాయకురాలు భోగ శ్రావణి

సారంగాపూర్, ప్రభాతవార్త :

మండలంలోని రేచపల్లి గ్రామంలో శనివారం శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశునికి జిల్లా బిజెపి నాయకురాలు భోగ శ్రావణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్, బిజెపి నాయకులు బద్దెల గంగరాజం, శివసేన యూత్ సభ్యులు సుంకం వేణు, బుర్ర మనోజ్‌గౌడ్, ముత్యాల మధు, సిరికొండ రఘు, బందెల నవీన్, కైరి వెంకట సాయిగౌడ్, నరేష్, కళ్యాణ్, పవన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



హైకోర్టు అడ్వకేట్ మిర్యాల రాంగోపాల్‌రావు తల్లి భాగ్యలక్ష్మి 12వ రోజు కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జగిత్యాల జిల్లా ఆర్టీఏ మెంబర్ సుధాకర్‌రావు.

## రాజకుమారి కుటుంబ సభ్యులకు 15 వేల సహాయం చేసిన తోటి వివోఏ లు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఓదెల గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో చనిపోయిన ఐకెపి వివోఏ ఈర్ల రాజకుమారి వారి కుటుంబ సభ్యులకు మండలంలోని తోటి వివోఏ లు అందరూ కలిసి తక్షణ సహాయం కింద 15వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ మంద అనిత, వారితో పాటు మండలంలోని అందరూ వివోఏ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# చర్చనీయాంశమవుతున్న ఎమ్మెల్యే 'కల్వకుంట్ల' వ్యవహారం..!!

**-పాత్రికేయులను ఇంటికి పిలిపించుకుని మరీ క్లాస్ పీకిన ఎమ్మెల్యే**

**-నిరహార దీక్ష చేస్తున్నారన్న విషయం తెలుసుకుని పాత్రికేయులకు మందలింపు**

**-మెట్‌పల్లిలో అసంతృప్తిలో మందలింపు**

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

ప్రజాస్వామ్యంలో నాలుగు స్తంభమైన మీడియా రంగం పట్ల కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వ్యవహరించిన తీరు కోరుట్ల నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. గత రెండు రోజుల క్రితం మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ (టియుడబ్లూ య్ జే ఐజెయు) ఆధ్వర్యంలో పాత్రికేయులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేయాలని, ఇళ్ళ స్థలాలను కేటాయించాలని, దళిత పాత్రికేయులకు దళిత బంధు మంజూరు చేయాలని, బిసి, మైనార్టీ పాత్రికేయులకు బిసి మైనార్టీ బంధు పథకాలు కేటాయించాలని ఈనెల 21న పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద నిరహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడానికి అవసరమైన కార్యచరణ రూపొందించారు. అయితే ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఆయన తనయుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు పాత్రికేయులతో మాట్లాడేది ఉందని నిరహార దీక్ష చేపట్టకుండా సాయంత్రం వచ్చి సంప్రదించాలని సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పాత్రికేయులు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఉన్న పార్టీ కార్యాలయంకు చేరుకున్నారు. ఇక పాత్రికేయులు వచ్చిన సమయం నుండి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, తనయుడు సంజయ్‌లు కోపంతో మాట్లాడినట్లు తెలుస్తుంది. వందల సంఖ్యలో ఉన్న పాత్రికేయులకు ప్రతి ఒక్కరికి ఇళ్ళ స్థలాలు అందించడం సాధ్యం కానది ఇప్పటి వరకు కొంతమది పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు అందించినట్లు తెలిపారు. తనకు తెలిసిన కేవలం ప్రధాన పత్రికలు ఐదేనని, నాకు పదులసంఖ్యలో పేపర్లు ఉన్నటు్ల తెలియదని ఇంత సంఖ్యలో ఉన్న పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం సాధ్యం కాదన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చేసిన వాఖ్యలతో అక్కడికెళ్ళిన పాత్రికేయులు ఖంగుతిన్నారు. అసలు తమను చర్చకు పిలిచి అసలు విషయాన్ని వదిలేసి ఇతర విషయాలను మాట్లాడటం పట్ల పాత్రికేయులు కొంత అసహానికి గురైనట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో తాను ఇళ్ళ స్థలాలను మంజూరు చేశానని ఎమె మ్లే య్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అక్కడ పనిచేస్తున్న ప్రతి ఒక్క పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అయితే ఇదేమి పట్టించుకొని కోరుట్ల ఎమె మ్లేయ్, ఆయన తనయుడు సంజయ్‌లు పాత్రికేయుల ఎదుట ఏకపక్షంగా మాట్లాడినట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు మెట్‌పల్లి పట్టణపరిధిలో సుమారు 30మంది పాత్రికే యులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరిగిందని, మరో పది మందికి పాత్రికేయులకు మంజూరు చేయడానికి అవసరమైన సహకారం అందిస్తానని తెలిపినట్లు తెలపడం కొసరు మెరుపు. ఇది ఇలా ఉండగా చర్చకురమ్మని పిలిచి కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అసహనం వ య్క్తం చేయడం పట్ల స్థానిక పాత్రికేయులు అసంతృప్తికి లోనైనట్లు సమాచారం. కాగా పాత్రికేయుల పట్ల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు కోరుట్ల నియోజకవర్గంలో

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

తెలంగాణరాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని రామలచ్చక్కపేట, మెట్ల చిట్టాపూర్ గ్రామాల్లో పెన్షన్‌దారులత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గాసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమీదితండా, ఎఎస్ఆర్ తండా, కెసిఆర్‌తండా, రంగారావుపేట, విట్టంపేట, మెట్లచిట్టాపూర్ గ్రామాలకు చెందిన పెన్షన్ దారులకు పెన్షన్ గుర్తింపు కార్డులను జడ్పిచైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరిగిందేమి లేదని తెలిపారు. 60ఏళ్ళ కాంగ్రెస్ పానలో చేయని అభివృద్ధి, తీసుకరాని సంక్షేమ పథకాలు ఇప్పుడేలా తీసుకవస్తారాని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం ఇవ్వకుండా తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతుందని మండిపడ్డారు. ఇప్పటి వరకు ప్రజల బాగోగులు పట్టించుకొని బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పి మభ్యపెడుతారాని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. వయోభారం దృష్టా య్ రాబోయే ఎన్నికల్లో తాను పోటీ చేయలేనని, ఇక ప్రజలకు సేవ చేసేందుకు తన కుమారుడు డా.సంజయ్ ముందుకు వస్తున్నాడాని ఆయనను భారీ మెజార్టి తో గెలిపించాలని కోరారు. అలాగే జడ్పి చైర్‌పర్సన్ వసంత మాట్లాడుతూ తెలంగాణలో అమలు చేసు్తన్న పథకాలు గుజరాత్‌లో ఎందుకు అమలు చేయడం లేదని బిజెపి నేతలు సమాధానం చెప్పాలన్నారు. అధికారంలోకి వస్తే గ్యారంటీ పథకాలని చెబుతున్న కాంగ్రెస్



నాయకులు ఆధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని అడిగారు. అనంతరం ఎమ్మెల్యేను, ఆ యన తనయుడిని పలువురు శాలువలతో, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఒ రాజేశ్వర్, తహసీల్దార్ శేఖర్, ఎంపిపి సాయిరెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరు పతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ సెంటర్ క్యాంప్

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వారి సౌజన్యంతో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ సెంటర్ క్యాంప్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులకు హెల్త్ చెకప్ చేసి మందులు పంపిణీ చేశారు. ఈమేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వచ్చత హీ సేవ 2023 ఇండియన్ స్వచ్చత లీగ సఫాయి మిత్ర సురక్ష షివిర్ ఆక్టోబర్ 2వరకు కార్యక్రమం ఉంటుందని దీనిలో భాగంగా మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్‌ను డా.వాణి, డా.నాగార్జున, డా.నిఖిల లు హెల్త్ చెకప్ చేస్తారాని ఇట్టి చెకప్‌ద్వారా కార్మికుల ఆరోగ్యం కోసం మున్సిపల్ సానిటేషన్ సెక్షన్ అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారాని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్చ సర్వేక్షణ్ కార్యరకమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం మెరుగు పరిచేందుకు ఇండియా స్వచ్చతా లీగ్ పోటీ కార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు. ఈ కార్యక్రమంలోమేనేజర్ వెంకటలక్ష్మి, సిబ్బంది గుర్రం రత్నాకర్, అక్షయన్, విష్ణు, జగన్నాథం, పుల్ల శేఖర్‌గౌడ్, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్త వేరు చేయు విధానం పై పాఠశాల విద్యార్థులకు అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం ఎస్‌హెచ్‌ఎస్ స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలం గొపరపల్లి గ్రామ పంచాయతీ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిడివో జి. సత్తయ్య ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సర్పంచ్ కర్క మల్లారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించి పాఠశాల విద్యార్థులకు తడి, పోడి చెత్త వేరు చేయు విధానం, పిల్లల బాధ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాజీద్, పంచాయతీ కార్యదర్శి పాఠశాల సిబ్బంది, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

# అబ్బాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

జూలపల్లి, ప్రభాతవార్త :



ప్రజలు ఆరోగ్యం కొరకై ఉచిత శిబిరం ఏర్పాటు, ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో బిపి, షుగర్ వైద్య పరీక్షలు 110 మందికి నిర్వహించారు. అనంతరం ఐదు గురికి టిబి వచ్చినట్లు నిర్ధారించారు. వారిని వైద్య పరీక్షల నిమిత్తం పెద్దపల్లి ప్రధాన ఆస్పత్రిని తీసుకువెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈర్ల మల్లేశం, డాక్టర్ జ్యోతి, ఏఎన్ఎం అరుంధతి, ఎంఎల్ఎస్‌సి అంజలి, సూపర్వైజర్ జయ, ఆశా వర్కర్లు వనజ, శ్యామల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి నాయకుడికి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శ

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పోతారపు రమేష్ తండ్రి పోతారపు భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మండలంలోని రామలచ్చక్కపేటలో నివాసముంటున్న రమేష్ యాదవ్‌ను కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ శనివారం పరమార్శించారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు లక్కం మహిపాల్ యాదవ్, చౌట్‌పల్లి అంజయ్య, బండ రాజేందర్, పిఆర్ శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుల్లలో ఓటరు అవగాహన కార్యక్రమం

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :




భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్యపర చడానికి మండలంలోని వెల్లుల్లలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి పాఠశాలల నుండి గ్రామ పంచాయితీ వరకు ప్లే కార్డ్ ్స ప్రదర్శిస్తూ ర్యాలీ తీసి గ్రామపంచాయితీ వద్ద మానవ హారం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఓటు యొక్క విలువ, ప్రాముఖ్యతను తెలియ జేసి వచ్చే శాసనసభ ఎన్నికల్లో తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు శంకర్, ఎస్ఎంసి చైర్మెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండవ సారి గ్రూప్ వన్ పరీక్ష రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యం

-ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రెండు సార్లు గ్రూప్‌వన్ పరీక్ష రద్దుతో నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని ఏబివిపి రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ మారవేణి రంజిత్ అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో రంజిత్ మాటా్లడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పెపర్ లీకేజిలు,పరిక్షల రద్దు పెపర్‌కు బదులు ఇంకో ప్రశ్న పత్రం కేవలం తెలంగాణ ప్రభుత్వంకు దక్కుతుందని అన్నారు. రెండు సార్లు గ్రూప్‌వన్ పరీక్ష రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరి అని అన్నారు. లక్షలాది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వం పైన చేసి ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దు చేసి నిర్వహించిన పరీక్షల్లో కూడా పకడ్బంది చర్యలు చెప్పటక పోవడం మండిపడ్డారు. ఉద్యోగాలు భర్తి చేయాలనే ఉద్దేశ్యం లేదని ఎలక్షను దగ్గరకు వస్తున్నాయని నోటిపికేషన్‌లను విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ఓటు బ్యాంకు కోసం అడపదడప నోటిఫికేషన్లు ఇస్తు పేపర్ లీకేజిలతో కుట్రపూరితంగా నిరుద్యోగాల జీవితాలను రోడ్డకి ఇడుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం లీకులతో పరీక్షలు రద్దు చేస్తు నియామకాలను తుంగలోకి తొక్కుతే లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలో చెలగాట మాడుతుందని అన్నారు. సిఎం వెంటనే బహిరంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ ,అభిలాష్, నాగరాజు, అరవింద్, మహేష్, నవీన్,సాయి, ప్రణయ్, రాజు,కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## సర్పంచ్‌ను పరామర్శించిన ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబుకు గుండె ఆపరేషన్ జరుగగా, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఆది శ్రీనివాస్ అంజిబాబును శనివారం పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, సాధ్యమైనంత విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఆది శ్రీనివాస్ వెంట జడ్పిటిసి నాగం కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సంటి దాసు, వట్టిమల్ల రవి తదితరులున్నారు.

# శాశ్వతంగా చట్ట సభలో నిలబడే అవకాశం లేకుండా నిషేదించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

పార్లమెంటరీ వ్యవస్థను అవహాస్యం చేసే విధంగా ప్రవర్తించిన రమేష్‌ను శాశ్వతంగా చట్ట సభలో నిలబడే అవకాశం లేకుండా నిషేదించాలని బిఎస్‌పి అసెంబ్లీ నియోజకవర్గ కమిటి అధ్యక్షుడు లింగపల్లి మధుకర్ అన్నారు.శనివారం సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో మధుకర్ మాటా్లడుతూ బహుజన సమాజ్‌వాది పార్టీ లోక సభ్యుడు డానీష్ ఆలీ పట్ల పార్లమెంటరీ వ్యవస్థను అవహాస్యం చేసే విధంగా ప్రవర్తించి విద్వేశ పూరితమైనటువంటి అలోచనతో వ్యాఖ్యనించిన బిజేపి ఎంపి రమేష్ వెంటనే సభ్యత్వం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ పరీక్షను హైకోర్టు రద్దు చేసిన నేపద్యంలో వెంటనే తెలంగాణ పబ్లిక్ కమిషన్ పాలక వర్గాన్ని రద్దు చేయాలని అన్నారు. గ్రూప్ వన్ అభ్యర్దులకు పదివేల రుపాయల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు నరేందర్, శ్రీనివాస్, కమలాకర్, రమేష్, తిరుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సెల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా బాలరాజు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



సిరిసిల్ల చేనేత సెల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా చంద్రంపేట వార్డుకు చెందిన గుడిసెట్టి బాలరాజు నియమిచినట్లు చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనే ఎల్లప్ప తెలిపారు. శనివారం బాలరాజుకు నియమకా పత్రం జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప అందించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. చేనేత సెల్ సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఆకునూరి బాలరాజ్, భాను తదితరులు ఉన్నారు.

## రెండు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం నర్సాపూర్,లాలపల్లి గ్రామాల్లో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు శనివారం ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించారు. వేసి రక్త నమూనాలను సేకరించి 15 మంది జ్వరంతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఇంటింటికి ఆశలచే ఫీవర్ సర్వే చేయించి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వైరల్ ఫీవర్ల వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు రోజులైనా జ్వరం తగ్గకపోతే టెస్టులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది,ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## హోమియో వైద్య శిబిరానికి స్పందన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన హోమియో వైద్య శిబిరానికి స్పందన లభించింది. దీర్ఘకాలిక వ్యాధులకు పూర్తిగా చికిత్స అందించే మందులు హోమియోలో లభిస్తాయని డాక్టర్ జ్యోష్న తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడప్తు శ్రీదేవి రాజు,ఎంపిటిసి సువర్ణ,ఉపసర్పంచ్ కరుణాకర్ రావులు ఉన్నారు.

## వర్షాకాలంలో మంచినీటికి కటకట

ఎలిగేడు,ప్రభాతవార్త :



మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటిని అందిస్తున్నామని పాలకులు గొప్పలు చెప్పుకోవడమే తప్ప క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ప్రజలకు మంచి నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ ఎస్సీ కాలనీకి వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు ధారలాగా రావడంతో ప్రజలకు నీళ్ల సరిపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచినీరు రావడంలేదని పాలకులకు కార్యదర్శి చెప్పినా పట్టించుకోవడంలేదని ఫుల్ కరెంటు షాక్ చూపి ప్రజలకు నీళ్లు అందివ్వడంలో విఫలం చెందారన్నారు. ప్రతిరోజు ప్రొద్దున మంచినీటికోసం కార్యదర్శి పాలకులకు ఫోన్ చేయవలసిన దుస్థితి ఉందన్నారు. కార్యదర్శి పంప్ ఆపరేటర్ పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని ఇళ్లల్లో నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న నాధుడే లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీకి మంచినీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## రిటైర్డు కార్మికులకు ఏరియర్స్ త్వరలో ఇప్పించే విధంగా చూడండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రిటైర్డు కార్మికులకు ఏరియర్స్ త్వరలో తప్పించే విధంగా చూడాలని డైరెక్టర్ పాను టిఆర్ఎస్‌కెవిస్ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల తేదీ ఖరారు కోసం హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ సెంట్రల్ కమీషనర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో 14 రిజిస్ట్రేషన్ యూనియన్‌లతోపాటు తెలంగాణ రేజినల్ సింగరేణి కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏరియర్స్ చెల్లింపుపై వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే వారికి కూడా తప్పక ఏరియర్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇదే విషయంపై టిఆర్ఎస్‌కెవిస్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎస్.వేణుగోపాల చారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారు వెంటనే స్పందించి, సింగరేణి సిఅండ్ఎండికి లెటర్ వ్రాసి తెలియజేస్తామని తెలిపినట్లు తెలిపారు.

## గణేష్ మండపలలో అన్నదానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపలలో ప్రత్యేక పూజలను మండప నిర్వహకుల అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం పద్మనగర్ వినయక ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పట్టణ సిఐ ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు బొల్లి రాంమోహన్,మ్యాన రవి, సెస్ డైరెక్టర్ దిడ్డి రమాదేవి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.మండపలలో కుంకుమ పూజలు, సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# మత్స్యకారుల సమగ్ర అభివృద్ధే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





**- ముదిరాజులు తెలంగాణ ముద్దు బిడ్డలు.. విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత మత్స్యకారుల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం శాస్త్రీయంగా ప్రణాళికలు రూపొందించి, మత్స్యకారులు సమాజంలో తలెత్తుకుని జీవించే విధంగా చెరువులలో, కుంటలలో సీడ్ చేప విత్తనాలను కలుపుతూ, మత్స్యకారులకు వలలు, చేపలు అమ్ముకోవడానికి వాహనాలను సమకూరుస్తూ వారి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో విప్ కౌశిక్‌రెడ్డి గ్రామాలలో సూడిగాలిలా పర్యటించి, ప్రభుత్వ పరంగా అందజేయవల్సిన చెక్కులను బాధితులకు అందజేసారు. ఆ తదుపరి వినాయక మంటపాలను దర్శించి, గణనాథుల ఆశీస్సులను పొందారు. అనంతరం కమలాపూర్ మత్స్యపారిశ్రామిక సహకారం సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమలాపూర్ పెద్ద చెరువు వద్ద కొత్తగా చెరువులోకి వచ్చిన కొత్త నీటిలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వం సరపరా చేసిన పలు రకాల మేలు జాతి లక్షలాది చేప పిల్లలను చెరువులో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్‌లు, గంగపుత్రులు చెరువులు, కుంటలు, వాగుల మీద ఆధారపడి, చేపల వృత్తినే నమ్ముకుని జీవిస్తారని, ఆ కుటుంబాలు అన్ని రంగాలలో రాణించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో మత్స్య సహకార కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ముదిరాజ్ బిడ్డను దానికి చైర్మన్‌ను చేసిన విషయాన్ని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. ముదిరాజ్ కులస్తులను తెలంగాణ ప్రభుత్వం ముద్దబిడ్డలుగా గౌరవిస్తుందని, తెలంగాణ సాధన పోరాటంతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి ప్రభుత్వానికి అన్ని విధాల వెన్నుదన్నుగా ఉంటున్న ముదిరాజ్ కులస్తులను కేసిఆర్ ప్రభుత్వం కడుపులో దాచుకుంటున్నదన్న విషయాన్ని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పుట్టి పెరిగిన బిడ్డను నేను.. నేనంటే గిట్టని వాళ్లు, నా ఎదుగదలను ఓర్వలేని వారు. ముదిరాజ్ కులస్తులను నేను అనని మాటలను అన్నట్టుగా చిత్రకరించి, వాళ్ల మనస్సులను నొప్పించారని, నేను వారి కుటుంబంలో ఒక బిడ్డనని, వారిని ఒక్క మాట నేను అన్న, నన్ను నేనే అగౌరవ పర్చుకున్నవాడిని అవుతానని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రేపు రానున్న రోజుల్లో మూడోసారి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాబోతున్నడని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత మత్స్య సహకార సంఘం కుటుంబాలపై ఉందని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. రానున్న కాలంలో మత్స్య సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి, వారికి వెన్నుదన్నుగా ఉంటామని ముదిరాజులు, గంగపుత్రులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కౌశిక్‌రెడ్డి చేతులెత్తి సహకార సంఘానికి నమస్కారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, మత్స్య పారిశ్రామిక సంఘం నేతలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణరావు, తడక శ్రీకాంత్, ఎర్రం ఇంద్రాసేనారెడ్డి, దుర్వేశ్ బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపిటిసిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవోఎంఎస్ నెం.142 రద్దు చేయాలి

**- జిల్లా వైద్యాధికారి శ్రీధర్‌కు వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిఎన్జీవోల కేంద్ర సంఘం పిలుపు మేరకు జీవో నెంబర్ 142 రద్దు చేయుట కొరకు జగిత్యాల జిల్లా ఫోరం జిల్లా అధ్యక్షులు ఏనుగంటి రాజేశం,కార్యదర్శి ఎండి.కుతుబుద్దీన్ జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి చేతుల మీదుగా జగిత్యాల జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది.వైద్య,ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వివిధ కేడర్ ఉద్యోగుల హేతుబద్దీకరణ కోసం జారీ చేయబడింది జీవో ఎంఎస్ నంబర్ 142 తేది రద్దు కోఎసం పిటిషన్‌పై విషయాన్ని గుర్తించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జియోమ్స్ నెం.142 జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందిని ఎలాంటి శాస్త్రీయ పద్దతులు పాటించకుండా,ఉద్యోగ సంఘాలలో చర్చించకుండానే సర్దుబాటు చేస్తున్నట్లు సమాచారం.కాబట్టి వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం జీవోఎంఎస్ నెం.142 రద్దు చేయాలి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల జనాభా ప్రాతిపదికన పారామెడికల్,మినిస్టీరియల్ స్టాఫ్‌ల సంఖ్యను పెంచాలి.కార్మిక సంఘాలతో చర్చల ద్వారా హేతుబద్దీకరణ ప్రక్రియ చేపట్టాలి.పదవీ కాలానికి దగ్గరగా ఉన్న క్యాడర్ ఉద్యోగులందరినీ ఆయా జిల్లాలో సర్దుబాటు చేయాలి.కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సంఘం టిఎన్‌జివోస్ అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జగిత్యాల జిల్లాపై డిమాండ్లపై విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ మధుకర్,కె.మురళి,ఫోరం మెడికల్ అండ్ హెల్త్ ఫోరం సభ్యులు పండరినాథ్, శ్రీధర్, గిరిధర్, స్వామి, మురళీధర్, తిరుపతి, శ్యామ్‌సుంధర్ పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి

**- రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్ధడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కోరారు. నాల్గవ డివిజన్ కృష్ణానగర్‌కు చెందిన సింధూర మహిళ్యా స్వశక్తి సంఘం ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రామగుండం నగర పాలక సంస్థ చేస్తున్న ప్రయత్నానికి సహకరిస్తూ సింధూర మహిళా స్వశక్తి సంఘం ముందుకు వచ్చి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వేడుకలలో ప్లాస్టిక్, పేపర్ ప్లేట్లు వినియోగంతో ఖర్చు పెరగడం, అనారోగ్యం, పర్యావరణానికి నష్టం జరుగుతుందని అన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా స్టీల్ పాత్రలు ఉపయోగించడం అన్నింటికీ మంచిదని అన్నారు. జీవనోపాధి కొరకు శ్రీదుర్గా భవానీ మహిళా సమాక్య సహకారంతో రుణం పొంది స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసుకున్న సింధూర మహిళా స్వశక్తి సంఘం తక్కువ ధరకే వేడుకలకు స్టీల్ పాత్రలు అద్దెకు అందిస్తున్నందున అందరూ ఆదరించి, ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ రావు, మెప్మా డిఎంసి రజనీ, ఎడిఎంసి మౌనిక, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఊర్మిళ, ప్రియదర్శిని, శమంత, స్వప్న, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్, రామగుండం పట్టణ సమాక్య అధ్యక్షులు నూనె లతా మోహన్, సింధూర స్వశక్తి మహిళా సంఘం సభ్యురాళ్లు నోముల గీత,ధనలక్ష్మి, ఆర్‌పి తిరుమల తదితరులున్నారు.

# ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరి ఓటు ఒక పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలి

**- ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన - జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరి పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని రాంనగర్, భాగ్య నగర్, సంతోష్ నగర్, విద్యా నగర్‌లో ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాలను పరిశీలించి ఇంటి యజమానులను కలిసి ఓటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక ఇంట్లో ఉన్న ఓటు హక్కు ఉన్న వారందరూ వేరు వేరు పోలింగ్ కేంద్రంలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంఒల ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దార్ రమేష్, ఆర్ఐలు అన్వార్, రఘు, బిఎల్ఓలు రజిత, తార, వనజ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధేశిత సమయంలో టిఎస్ఐపాస్ అనుమతులు జారీ చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**- జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ, జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి, యువతకు ఉపాధి కల్పించేందుకు టిఎస్ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి, పరిశ్రమల స్థాపన, టిఎస్ఐ పాస్, టి ఫ్రైడ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిఎస్ ఐ పాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 18 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో టీ ఫ్రైడ్ పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన 5 మంది ఎస్సీ, ఎస్టీ సేవా రంగ యూనిట్లకు 16.68లక్షల పెట్టుబడి సబ్సిడీని అదనపు కలెక్టర్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జిఎం పరిశ్రమల శాఖ మధుసూదన చారి, లీడ్ బ్యాంక్ మెనేజర్ వెంకటేష్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన శర్మ, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, విద్యుత్ శాఖ డిఈ రవి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులున్నారు.

# స్మశాన వాటికకు దారేది..?

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో స్మశాన వాటికకు రోడ్డు లేక ఎవరైనా మృతి చెందితే వాగుల దహనం చేయాల్సి వస్తుందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఏఒక్క అధికారి కూడా సమస్యపై స్పందించడం లేదని బిజెపి ఐటి సెల్ జిల్లా కోర్ కమిటి మెంబర్ అంజిరాజ్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో ఇట్టి సమస్యపై చివరికి కలెక్టర్‌కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా ఎంక్వేయిరీ చేసి చేతులు దులుపుకున్నారాని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే స్మశాన వాటికకు రోడ్డు వేసి బాగు చేయాలని కోరారు. లేని యెడల గ్రామస్థులంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తామని తెలిపారు.

# రైతాంగ ఉద్యమానిది గర్వించదగిన చరిత్ర

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారతదేశ రైతాంగ ఉద్యమానికి గర్వించదగిన చరిత్ర ఉందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ అన్నారు. కోతి రాంపూర్‌లోని ముకుంద లాల్ మిశ్రాభవన్‌లో రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అధ్యక్షతన రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి తరగతులలో రైతాంగ ఉద్యమాలు, విశిష్టత అనే అంశంపై ఆయన మాట్లాడారు. బ్రిటిష్ కాలంలో సామ్రాజ్యవాద పెత్తనానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా కాడి, మేడి పట్టారని అన్నారు. జమీందారీ వ్యవస్థను నిర్మూలించి రైతుకే భూమిపై సర్వహక్కులు అందేలా పోరాటాలు చేసిందని అన్నారు. ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయడంలో రైతాంగం పోరాటం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. వ్యవసాయాన్ని కార్పొరేటర్లకు అప్పగించడం కోసం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. రానున్న కాలంలో ప్రగతిశీల ఉద్యమాలకు శక్తులకు ఊపినిచ్చే ఉద్యమాలు రావడంలో సందేహం లేదన్నారు. ఇది మరీ రైతాంగ ఉద్యమాలను మరింత సంఘటిత పరుస్తుందన్నారు. రానున్న కాలంలో ఎలాంటి పరిణామాన్ని అయిన దీటుగా ఎదుర్కొనే విధంగా రైతు సంఘాన్ని తీర్చిదిద్దాలన్నారు. చరిత్ర నుండి అనుభవాలు గుణపాఠాలు తీసుకొని రైతు సంఘం మరింత ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్ణ వెంకటరెడ్డి, వెలమారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎండి.గఫూర్, సత్తిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అలివేలు, గంగాధరప్ప, ఆంజనేయ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, జనార్ధన్ రెడ్డి, సంపత్ రావు, గుండేటి వాసుదేవ్, వరాల రవికుమార్, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలను సందర్శించిన జయపాల్ రెడ్డి



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని పలు గణపతి మండపాలను శనివారం కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయానను గణపతి మండపాల కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. గణ నాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులు కరీంనగర్ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో కరీంనగర్ ప్రజలకు మంచి రోజులు రానున్నాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గణ నాధునికి పాలకాయ, నైవేద్యం, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంకమ్మతోటలోని 36వ డివిజన్‌లోని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని సందర్శించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్థానికులతో కాసేపు ముచ్చటించారు.

# శిథిలమైన రోడ్లను తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

**- సిపిఎం జోన్ కార్యదర్శి సంపత్**




**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల పరిధిలోని లింకుతార్ రోడ్లన్నీ వర్షాలకు గుంతలుగా ఏర్పడి ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్లను నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టాలని సీపీఎం మానకొండూర్ జోన్ కమిటీ సభ్యుడు మాతంగి శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకరి సంపత్ మాట్లాడుతూ మానకొండూర్ నుండి జగ్గయ్యపల్లె, లింగాపూర్, వెల్ది, వేగురుపల్లి, ఊటూర్ గ్రామాలకు వెళ్లె రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యిందని ఆరోపించారు. రోడ్డు నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారని ఆరోపించారు. జమ్మికుంట నుండి కరీంనగర్ వరకు ఉన్న రోడ్డు అన్నారం వరకు నిర్మించి పూర్తిచేయకుండా అధికారులు మధ్యలోనే వదిలేశారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల రోడ్లను నిర్మాణం చేయాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు సిపిఎం ఆధ్వర్యంలో పలుమార్లు వినతిపత్రం అందజేసిన పట్టించుకోవడంలేదన్నారు. ప్రజా సమస్యలపై ఈనెల 26నుండి 30వరకు ఆయా గ్రామాలలో ప్రజలందరినీ సమీకరించి సంతకాల సేకరణ చేసి ప్రత్యేక పోరాటం నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో ధర్నాలు చేస్తామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాప్రతినిధుల ఇళ్లముందు ఆందోళన చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యుడు శ్రీరాములు నారాయణ, రాయికంటి శ్రీనివాస్, భద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరెంటు షాక్‌తో మరణించిన గోగికార్ బాపురావు కుటుంబ సభ్యులకు స్వయంగా ఇంటివద్ద ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.5 లక్షల బాండ్ అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ 41వ వార్డుకి చెందిన గోగికార్ బాపు రావు ఇటీవల కరెంటు షాక్‌తో మరణించగా వారి భార్య శోభ,కుటుంబ సభ్యులకు వారి ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం ద్వారా మంజూరైన 4 లక్షల 50వేల బాండ్,50 వేల చెక్కును అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే దిశగానే కార్యక్రమాలు చేపడుతున్నారని,కుటుంబానికి కొంత ఆర్థిక సాయంగా ఉంటుందని ప్రభుత్వం మంజూరు చేసిందని,ఉమ్మడి రాష్ట్రంలో గత నాయకులు పట్టించుకోలేదని,పథకాలు ప్రజలకు అందేవి కావని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రి ప్రజల శ్రేయస్సు,అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన చేస్తున్నారని,ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు.రాష్ట్రంలో అన్నివర్గాల అభ్యున్నతి కోసం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన కరెంటుతో ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చింది అని అన్నారు.నాణ్యమైన విద్యుత్ కోసం పట్టణంలో 2వేల పైగా స్తంభాలు వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, కో ఆప్షన్ అంజయ్యగౌడ్,కౌన్సిలర్ శివకేసరిబాబు,బొడ్ల జగదీష్, రాజేష్, అడువాల లక్ష్మణ్, నారాయణ, తిరుపతి, పోచాలు, మల్లేశంగౌడ్ ,దుమాల రాజ్‌కుమార్, సత్యం, ఫారుక్, భూమయ్య, అహమ్మద్, భూమయ్య, రాజు, శివ, క్రాంతి, ప్రభాకర్‌రావు, విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## వేణుగోపాల్ అంతిమ యాత్రలో వేలాది మంది

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బుధవారం అల్లునూరు సమీపంలోని కాకతీయ కాలువలో పడి దుర్మరణం చెందిన న్యాయవాది వేణుగోపాల్ రావు అంతిమ యాత్ర శనివారం నగరంలోని హౌసింగ్ కాలనీ నుండి తీగల వంతెన బ్రిడ్జి కింద ఉన్న స్మశాన వాటిక వరకు జరగగా వేలాది మంది అభిమానులు అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. యువ న్యాయవాది వేణు గోపాల్‌రావు మరణం బాధాకరం అని రైతు ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు, కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునందన్‌రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పి.వి రాజ్‌కుమార్, పలువురు న్యాయవాదులు, అభిమానులు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు. అంతకుముందు మృతిని కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు.

## పరీక్ష నిర్వహణలో కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందింది

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పరీక్షలు నిర్వహించడంలో కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని, గ్రూప్ వన్ పరీక్ష రద్దు ప్రభుత్వ పనితీరు, అసమర్ధతకు నిదర్శనమని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ అన్నారు. శనివారం గ్రూప్ వన్ పరీక్ష రద్దు విషయంపై ఆయన కరీంనగర్ మాట్లాడుతూ.. పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని, లోగోడ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం, లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహిస్తున్న విధానాలే నిదర్శనంగా నిలుస్తుందన్నారు. పరీక్షల విధానాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని, అందుకే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ రద్దు చేసిందన్నారు. నిరుద్యోగ యువత పోటీ పరీక్షలను ఎదుర్కొంటున్న విద్యార్థులంతా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## టాటా ఏఐఏలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని ఐబీ చౌరస్తాలోని టాటా ఏఐఏ జీవిత బీమా కంపెనీలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ రెడ్డి సూర మాట్లాడుతూ.. విఘ్నాలు తొలగించేది వినాయకుడైతే, కుటుంబానికి ఆర్థిక రక్షణను కల్పించేది టాటా ఏఐఏ జీవిత బీమా అని అన్నారు. కంపెనీ ఉద్యోగులందరిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఘనంగా మేళ తాళాలతో శోభాయాత్ర నిర్వహించి గణేష్ నిమజ్జనం పూర్తి చేశారు. కంపెనీ భాగస్వామి నరేందర్‌రావు, అకౌంటెంట్ మహేందర్, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి, ఆదర్శ్, సుమలత, బాపురెడ్డి, పూర్ణచందర్‌రావు, అజయ్, సురేష్ బోడిగె తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటీసీ ఆధ్వర్యంలో అన్నదానం

**మానకొండూర్, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాల భాగంగా మానకొండూర్ మండల కేంద్రంలోని శ్రీబాలాంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టాపించిన గణనాథునికి శనివారం మానకొండూర్ ఎంపిటీసీ–2 పిట్టల కవితమధు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముందుగా గణనాథునికి హోమం, కుంకుమపూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలం

**- ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న సిఎం కేసీఆర్**

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకన్న**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్భాటంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కసబోసుల వెంకన్న ఆరోపించారు. ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి, బిసి, మైనార్టీ పథకాలు హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇంత వరకు పేదలకు పంపిణీ చేయలేదని ధ్వజమెత్తారు. ఎన్నిక దృష్ట్యా ముఖ్యమంత్రి గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. అసంపూర్తి పథకాలతో మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టి మరోసారి అధికారం చేజిక్కిం చుకోవాలని చూస్తున్నారని అన్నారు. కానీ గోడల మీద రాతలకు, ఫ్లెక్సీలకు, హోర్డింగులకు, ప్రచార సంచులకు మాత్రమే పరిమితమ వుతున్నారు కానీ ప్రజల గుండెల్లో ఇముడలేక పోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలనే బిఆర్ఎస్ పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. సోనియాగాంధీ ప్రజలకు అమలు చేయబోతున్న ఆరు డిక్లరేషన్ పథకాలను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో త్వరలో గడప గడపకు తీసుకెళ్ళే



ప్రచార కార్యక్రమం చేపట్టబోతున్నామని అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పందిళ్ళ శంకర్, చిలువేరు రాజమౌళి, పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజీత్ రెడ్డి, గొట్టే ప్రభుదాస్, గుర్రపు మురళి, అకినపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి విధ్యార్థులే.. రేపటి సైంటిస్టులు

**స్మైల్ ఫౌండేషన్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నేటి బావితరం విధ్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని తీర్చిదిద్ది నప్పుడే రాబోయే కాలానికి వారు గొప్ప సైంటిస్టులుగా (పరిశోదకులు) కాగలరని ప్రిన్సిపల్ ప్రపుల్లదేవి అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని ఎంజెపి (మహత్మ గాంధీ జ్యోతిరావుపూలే) బాలికల పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ కార్యక్ర మాన్ని స్మైల్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ గర్మి కపూర్, ఆర్సిఎం మనోహర్‌రెడ్డిలు ప్రారంభిం చారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని విధ్యార్థులకు గత ఆరు నెలల నుండి నీటి ఎనర్జీ, ప్లాస్టిక్ వేస్టేజ్‌లపై, జీవితంలో విధ్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై సుమారు 5153 మంది విధ్యార్థులకు వర్క్‌షాపు నిర్వహించి, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసామని, మేనేజర్ గర్మి కపూర్ అన్నారు. శాస్త్రీయంగా, విధ్యార్థులు తయారు చేసిన పలు రకాల ప్రాజక్టులను కమలాపూర్ ఎంజెపి బాలికల పాఠశాల యందు విధ్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఉమ్మడి జిల్లా పరిధిలోని 17 పాఠశాలల నుండి 130 సృజనాత్మక ప్రాజెక్టులను విధ్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబర్చిన విధ్యార్థులకు ప్రతి సంవత్సరం 5000 మందిని శాస్త్రవేత్తలను తయారుచేయుట లక్ష్యంగా ఎంచుకుని, ఈ ప్రాజెక్టును ఎంపిక చేసినట్లు ఆర్సిఎం మనోహర్‌రెడ్డి తెలిపారు. భారతదేశంలో 25 రాష్ట్రాలలోని



2000 మారుమూల గ్రామాలు, పట్టణ మురికి వాడలలో విద్య, ఆరోగ్య సంరక్షణ, జీవనోపాది, మహిళ సాధికారతపై 400 కంటే ఎక్కువ ప్రాజెక్టులను కలిగి ఉన్న షెల్ గ్లోబల్ ఫ్లాగ్ షిప్ సోషల్ ఎన్‌వేస్ట్‌మెంట్ స్టెమ్ విద్య కార్యక్రమాన్ని స్థానిక ప్రపంచ సవాళ్లను అర్దం చేసుకోవడం నావిగేట్ చేయడం, వాటిని పరిష్కరించడం ద్వారా పాఠశాల విధ్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విధ్యార్థినీ, విధ్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడి, పొడి, హనికరమైన చెత్తపై విద్యార్థులతో ప్రతిజ్ఞ

**-ఎంఈఓ శ్రీనివాస్, ఈఈ శ్రీకాంత్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తడి, పోడి, హాని కరమైన చెత్త గూర్చి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవ గాహన కల్పిం చాలని ఎంఈఓ శ్రీని వాస్, ఎన్విరా న్‌మెంటల్ ఇంజనీర్ (ఈఈ) శ్రీకాంత్ విద్యార్థులకు సూచిం చారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభు త్వ గర్ల్స్ హైస్కూల్ లో విద్యార్థులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. మన ఇంటికి, వాడకి రోజు వచ్చే మున్సిపల్ వాహనానికి తడి, పొడి హనికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, స్కూల్ పిల్లలకి మున్సిపల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రులకు తడి, పొడి హనికరమైన చెత్తపై మీ ఇంట్లో వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. వేస్ట్ టూ వండర్ కాంపిటేషన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకుని చెత్త నుండి నూతన వస్తువులను తయారు చేసి ప్రతి ఒక్కరు 30వ తేదిన పాల్గొని ఉత్తమంగా ప్రదర్శన కనబర్చాలని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ విద్యార్థులకు సూచనలు చేశారు. వాడ్ మాస్టర్ సుధాకర్, మహేష్, వెంకటేశ్వర్, ఐలయ్య, సారంగపాణి, రేణుక, రమేష్, హెల్త్ అసిస్టెంట్ మహేష్ తో పాటు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి సర్కారు పెద్దపీట

వెల్గటూర్,ప్రభాతవార్త :



మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి దామోదర్ పేర్కొన్నారు.శనివారం జగిత్యాల జిల్లా స్తంభంపెల్లి గ్రామంలో గల పెద్ద చెరువులో లక్ష రొయ్య పిల్లలను పోసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల వలసలను నివారించేందుకోసం ప్రభుత్వం చెరువులు,కుంటలు,ప్రాజెక్టుల్లో సమీకృత మత్స్య అభివృద్ధి పథకంలో భాగంగా చేపలు,రొయ్య పిల్లలను ఉచితంగా పోస్తుందని అన్నారు.జగిత్యాల జిల్లాలో రొయ్యల పెంపకం కోసం 16 చెరువులను గుర్తించినట్లు తెలిపారు.కాగా వాటిలో ప్రభుత్వం 20 లక్షల రొయ్య పిల్లలను పోయనున్నట్లు వివరించారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగుల రాజయ్య,ప్రధాన కార్యదర్శి గుమ్ముల శంకరయ్య,డైరెక్టర్లు నాగుల రమేష్,బోరె ఉషయ్య,సభ్యులు నాగుల వెంకయ్య,మంగలిపెల్లి రాజయ్య,నాగుల భీమయ్య,గుమ్ముల లింగయ్య, రామన్న, రాజయ్య,నరేష్‌పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఓటరు జాబితాలో తప్పొప్పుల బాధ్యత బిఎల్ఓలదే

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఓటర్ జాబితాలో తప్పొప్పులను సవరించే బాధ్యత స్థానిక బిఎల్ఓ లదే అని జిల్లా కలెక్టర్ గోపి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌కి హజరైనా బిఎల్ఓ లు హజరై సమీక్షను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఫారం 6 లు అనగా నూతన ఓటర్లు 18, 19 ఏండ్లు దాటిన వారు ఎంత మంది నమోదు అయ్యారు. అలాగే మరణించిన వారి వివరాలు ఆన్‌లైన్ లో నమోదు చేస్తున్నారా అని చేర్పులు, మార్పులు ఏమున్నా త్వరితగతిన పూర్తి చేయాలని, ఎన్నికల సమయంలో ఓటర్ లిస్ట్‌లో తప్పొప్పులు ఏమి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక బిఎల్ఓ లదే అని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ రజని, గిర్ధావర్లు తిరుపతి, సంతోష్ కుమార్, ఏఎస్ఓ హేమ, కార్యాలయ సిబ్బంది రాజేందర్, రాజు, రమేష్, కాజీమ్, స్వామి, నవీన్, మండల బిఎల్ఓ లు, మున్సిపల్ ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఇంగిలే మోతయ్య, ఇంగిలే ఉప్పలక్కలు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను రైతు ఋణ విమోచన కమిటీ చైర్మన్ ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, ఆరె సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు జెండా రాజేష్, కరీంనగర్ జిల్లా ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నాగేశ్వర్‌రావు, డివిజన్ ఇన్‌చార్జ్ ప్రభాకర్, ఇల్లందకుంట ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఇరువాల శ్రీనివాస్‌లు కలసి వారి కుటుంబాలను పరామర్శించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయాన్ని అందించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



బూజునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన కటంగూరి కృష్ణారెడ్డి కుటుంబాన్ని ఎంపిపి సరిగొమ్ముల పావని భర్త బిఆర్ఎస్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్ పరామర్శించి వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబాన్ని అన్ని వేళలా ఆదుకొంటామని వారికి మనోధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఎగ్గటి జగన్, పార్టీ ప్రెసిడెంట్ బూరుగుల ఐలయ్య, దివాకర్ రెడ్డి, బాల్‌రెడ్డి, భాస్కర్, రవీందర్‌రెడ్డి, సరోజనలు పాల్గొన్నారు.

# గణనాథునికి 108 రకాల నైవేద్యాల సమర్పణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో నెలకొల్పిన గణనాథునికి అధికారులు, క్లరికల్ స్టాఫ్, జిఎం ఆఫీస్ సిబ్బంది 108 రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. పూజా కార్యక్రమానికి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరై, స్వామివారికి కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిఎం మాట్లాడుతూ జిఎం ఆఫీస్‌లోని అధికారుల, ఆఫీస్ స్టాఫ్ కలిసికట్టుగా 108 రకాల ప్రసాదాలను ఎంతో భక్తి శ్రద్ధలతో చేసి, వినాయకునికి సమర్పించిన ప్రతీ ఒక్కరిని స్వామి వారి కృపా కటాక్షలు వారి యందు ఉంటాయని కోరారు. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసి కట్టుగా ఐక్యతగా ఉంటూ కలిసి పని చేసే సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, అధికారులు ఆంజనేయ ప్రసాద్, ప్రభాకర్, బాలసు బ్రహ్మణ్యం, ధనలక్ష్మి బాయి, సాంబ



శివ రాజు, వీరారెడ్డి, హనుమంత రావు, దేవాచారి, ఇందూరి సత్యనారాయణ, రాజశేఖర్, మురళీ, ఇతర అధికారులున్నారు.

# విఘ్నేశ్వరులను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖని పట్టణంలో గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా పలు ఏరియాల్లో నెలకొల్పిన గణేష్ మండపాల వద్ద గణనాథులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం చల్లంగా ఉండేలా దీవించాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. రామగుండం నుంచి తనకు ఒకసారి అవకాశం కల్పించేలా దీవించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగస్వామి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, గాదం నందు, ముస్తాఫా, ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు యుగంధర్, పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్, ఎస్సీ విభాగం గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు పంజా శ్రీను, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, యూత్ కాంగ్రెస్ గోదావరిఖని టౌన్ ప్రెసిడెంట్ శివ, ఎన్ఎస్‌యుఐ నాయకులు దాసరి విజయ్, పార్టీ నాయకులు అనుమ సత్యనారాయణ, కీర్తి నాగరాజు, ఆడేపు దశరథం, మేకల పోచం, ప్రవీణ్, కిరణ్, శ్రవణ్ కుమార్ తదితరులున్నారు.

# రామగుండం నగర పాలక పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించండి

**- పెద్దపల్లి అదనపు కలెక్టర్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుని వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెద్దపల్లిలో జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన నిరుపేదలకు దళిత బంధు ఇవ్వాలని కోరారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా డంప్ యార్డ్ ఏర్పాటు



చేయాలని కోరారు. అవినీతి మత్తులో తూగుతున్న టౌన్ ప్లానింగ్, జనన మరణ అధికార యంత్రాంగంపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఈ వినతి ద్వారా అదనపు కలెక్టర్‌ను కోరారు. వీటిని అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, చర్యలు తీసుకుంటామని తెలిపారని, మద్దెల దినేష్ చెప్పారు.

# బహుజన జెండాను దొరల ప్రభుత్వంపై దిక్కార పతాక లాగా ఎగురవేస్తాం

**రామగుండం నియోజక వర్గ అధ్యక్షునిగా నియమింపబడ్డ అంబటి నరేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

బహుజన్ సమాజ్ పార్టీ రామగుండం నియోజక వర్గ అధ్యక్షునిగా అంబటి నరేష్ నియమితులయ్యారు. పెద్దపల్లిలో జరిగిన సభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ రామగుండం నియోజక వర్గ అధ్యక్షునిగా అంబటి నరేష్‌ను నియమించారు. అనంతరం బిఎస్‌పి పార్టీ జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు చేతుల మీదుగా అంబటి నరేష్‌కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీకి అంబటి నరేష్ లాంటి యువ నాయకుడు అవసరమని అన్నారు. నియమితులైన అంబటి నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ నీలి రంగు బహుజన జెండా దొరల ప్రభుత్వంపై దిక్కార పతాక లాగా ఎగురవేస్తామని, రాజ్యాధికారం లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ



బలోపేతం చేసి, పార్టీ గెలుపునకు కృషి చేస్తానని నరేష్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు కేతావత్ కృష్ణ నాయక్, సంజీవ్ పటేల్, శివ తదితరులున్నారు.

# గణేష్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.

గణేష్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని డిసిసి అధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆ వినాయకుడి దీవెనలు అందరిపై ఉండాలని వేడుకునా న్నరు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ యువకులు, సాయి, మర్రి పవన్, గుర్రం గంగాధర్, గణేష్, మర్రి ప్రసన్న కుమార్, పెద్ది గణేష్, తిరుమల్ పాల్గొన్నారు. అలాగే మర్రి గడ్డ గ్రామంలో కూడా గణేష్ మండపం వద్ద ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సర్పంచ్



నేతికుంట జలపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూది శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త



# ప్రజా సంక్షేమం కోసం హోమం చేసిన ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం స్థానిక జవహార్ నగర్ స్టేడియం వద్ద గల జయ దుర్గా దేవి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి హోమం చేశారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలవాలని, సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పాలన సాగించాలని ఎమ్మెల్యే అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయన కొడలు, కొడుకు మణిదీప్ స్నేహిత దంపతులు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద అన్నదానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గణపతి నవరాత్రుత్సవాల్లో భాగంగా యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ ఉమా మహేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మేడి రమేష్ శ్రీలత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపంలో విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జల్ది శంకర్ లక్ష్మి, దమ్మాల శ్రీనివాస్ జ్యోతిక, కల్వల ఓదెలు దుర్గ, రఘునాథ్ లోధ్ శాంతకుమారి, మోదంపురం శ్రీకాంత్ సంకీర్తన, సౌజన్య ఇంద్రకీర్తన, రాణి మౌనిక, మాతంగి రవి అరుణ, దమ్మాల వెంకట రమణ వెంకట రమణమ్మ, ముస్కుల అనిల్ రెడ్డి, పారె నరేందర్, విజయ్, మౌనిక, అనూష, కీర్తన, రాణి, ఇంద్ర, తిలక్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద రామక్రిష్ణ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందుర్తి మండలంలోని నర్సింగపూర్, మల్యాల, చందుర్తి గ్రామాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ శనివారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం యొక్క మూలాలు చాలా బలమైనవని, రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల, హిందువుల విశ్వాసాల పట్ల చిన్న చూపు చూస్తున్నాయని, వినాయక మండపాల నిర్వహకులను కూడా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, హిందుత్వ వ్యతిరేక శక్తులను ప్రజలు నిరంతరం గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి తదితరులున్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి అమలు

**- ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని కళ్యాణ లక్ష్మి అమలు అవుతుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసి మాట్లాడారు. మండల పరిదిలోని కాట్నపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించే పల్లెదావఖానకు కొలిమికుంట గ్రామంలో 4 లక్షల 60వేల రూపాయల నిర్మించే ఆర్‌ఎంపి పిఎంపి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం చొప్పదండి వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో 91 మంది లబ్దిదారులకు 91,10,556 రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాకముందు నేను రానుబిడ్డో సర్కారు దవాఖానకు అనే పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడి ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలతో ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. చొప్ప దండిలో 100 పడలక ఆసుపత్రిని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, దేశంలో ఏరా ష్టంలో లేని విధంగా ప్రజలకు వైద్యసేవలు అందించడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆరోగ్య సర్వే జరుగుతుందని తెలిపారు. 120 కోట్ల రూపాయలతో చొప్పదండి మున్సిపాలిటిలో సెంట్రల్ లైటింగ్, డ్రైనేజి అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ పథకం ద్వారా పెళ్లైన పేదింటి ఆడబిడ్డలకు 1,00,116 రూపాయలు ఇచ్చి ఇప్పటి వరకు 8 వేల కోట్ల రూపాయలను టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, ఆర్నకొండ సింగిల్‌విండో చైర్మెన్ మినుపాల తిరుపతిరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, చీకట్ల రాజశేఖర్, బందారపు ఆజయ్‌కుమార్, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, వెల్మ నాగిరెడ్డి, కొత్తూరి మహేష్, చిలుక లింగయ్య, చెట్‌పల్లి పద్మ,గొల్ల సునంద గట్టయ్య, దుర్గం పద్మ, లింగంపల్లి లావణ్య, కట్టెకోల లక్ష్మణ్, నెరుమట్లమల్లేశం, పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జనం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో మట్టి గణపతిని ప్రతిష్టించి ఐదురోజులు పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆరవ రోజైన శనివారం మద్యాహ్నం అత్యంత ఘనంగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్బంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ గణనాథుని జ్ఞానానికి ప్రతినిధి, వివేకానికి ప్రతీక అని అన్నారు. గణనాథుని యొక్క ప్రతి అవయం ఒక్కొక్క విశిష్టతను తెలియజేస్తుందని అంటూ గణనాథుని తల గొప్పగా ఆలోచించమని, అలాగే చాటంతా చేవులు శ్రద్దగా వినమని, కన్నులు ప్రతి ఒక్కరి దృష్టి తమ లక్ష్యంపైనే ఉండాలని అతని యొక్క నోరు తక్కువగా మాట్లాడమని, పొట్ట సుదీర్ఘ జీవితానుభవాన్ని, అతని వాహనం ఎలుక మనిషి యొక్క చంచల స్వభావాన్ని తెలియజేస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ నవరాత్రుల్లో ప్రతి ఒక్క విద్యార్థి రోజుకు ఒక మంచి స్వభావాన్ని అలవర్చుకోవడానికి పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తమలోని చెడు స్వభావం తొలిగిపొతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతోపాటు అంకితబావం కలిగిన టీచర్లు మల్లేశం, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సీమ తబస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య, లక్ష్మి మాల, తేజ, ఔత్సహిక విద్యార్థులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యేకు కెబుల్ ఆపరేటర్ల సంపూర్ణ మద్దతు

**- కరోనా ఆర్థికమాంద్యం ఉన్న కూడా అభివృద్ధి చేస్తాం**

**-రాబోయే రోజుల్లో కొండగట్టు మరొక తిరుమలగా మారుతుంది**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:

చొప్పదండి నియోజక వర్గంలోని కెబుల్ ఆపరేటర్లు బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్థానిక బిడ్డగా కెబుల్ ఆపరేటర్ల సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేక పోయారని అన్నారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకు లకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండ దని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తూన్నాని అన్నారు. అందరికి అందు బాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని అన్నారు. రాబోయే రోజుల్లో కొండ గట్టు మరొక తిరుమలగా మారుతుందని తెలిపారు. చొప్పదండి నియోజక వర్గం చొప్పదండి మున్సిపాలిటిని అన్ని రకాల అభివృద్ధి చేసుకోవడం



జరుగుతుందని అన్నారు. చొప్పదండికి డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా సాగుతున్నాయని అన్నారు. లంచాలకు ఆస్కారం లేకుండా పనిచేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కెబుల్ ఆపరేటర్లు పాల్గోన్నారు.

# రైతులకు కూరగాయల విత్తనాల పంపిణి

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండల పరిదిలోని కొండన్నపల్లి హిమ్మత్‌నగర్ గ్రామాలలో 126 మంది రైతులకు ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటి ఆద్వర్యంలో ఐదు రకాల కూరగాయల విత్తనాలను శనివారం పంపిణి చేశారు. ఈ సందర్బంగా కేవికే సైంటిస్ట్ వేణుగోపాల్ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీతా మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతోనే కూరగాయలు పండించుకోవాలనిఅన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు ఉపయోగించుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రసాయన ఎరువులతో పండించిన కూరగాలయు తినడం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. రసాయనాలు లేని సేంద్రియ విత్తనాల ద్వారా కూరగాయాలు సాగుతో పాటు పంట మార్పిడి చేసేందుకు కృషి చేసి ఆరోగ్యంగా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సేంద్రియ విత్తనాలు వాటి ఉపయోగాలు పలు అంశాలపై రైతులకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రేండ్ల జమున శ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, సంస్థ ప్రాజేక్టు కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ అరుణ, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప, స్రవంతి, మౌనిక, ప్రతినిధులు ఆయా గ్రామాల గ్రామ పంచాయతీల సిబ్బంది 126 మంది రైతులు పాల్గోన్నారు.



చొప్పదండి వార్త

# వయస్సుకు తగిన బరువు ఉంటేనే ఆరోగ్యం

**- ఎసిడిపిఒ సౌందర్య**

చొప్పదండి ప్రభాతవార్త:



పిల్లలు వయస్సుకు తగిన బరువు ఉంటేనే అరోగ్యంగా ఉన్నట్లని గంగాధర ఐసిడిఎస్ ప్రాజేక్టు ఎసిడిపిఒ సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశ మందిరంలో మహిళలకు పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం పోషకాహార ప్రాముఖ్యత కిచెన్ గార్డెన్, మిల్లెట్ ఫుడ్, తక్కువ బరువుతో ఉన్న పిల్లల గురించి అవగాహన కల్పించారు. ఐకెపి డిపిఎమ్ రమ, ఎపిఎం నర్మద, సిసిలు చంద్రనారాయణ, లక్ష్మణ్ ,శ్రీనివాస్, పర్శరాములు, ఎంఎస్ఎ రేణుక, విఒఎలు అంగన్‌వాడీ టీచర్స్ సుజాత, మల్లీశ్వరి, హజరయ్యారు.

# కేబుల్ ఆపరేటర్లపై ఎలక్ట్రికల్ పోల్ టాక్సు రద్దు చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గ పరిధిలోని కెబుల్ ఆపరేటర్లపై ఎలక్ట్రికల్ పోల్ టాక్సీని రద్దు చేయాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. కేబుల్ స్థంబాల ద్వారా పోవడంతో టాక్సులు వేస్తున్నారని రాష్ట ముఖ్యమంత్రి వరంగల్ సభలో పోల్‌పై టాక్స్‌ను రద్దు చేస్తానని ప్రకటించినట్లు గుర్తు చేశారు. నిరుద్యోగులమైన కేబుల్‌ఆపరేటర్లు దీనిపై ఆదారపడి జీవిస్తున్నామని అన్నారు. ఇతర ఏ జిల్లాలో కూడా పోల్ టాక్సు వసూలు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లు సంఘం నాయకులు మరిమడ్ల రాజుపటేల్, పలువురు ఆపరేటర్‌లు పాల్గోన్నారు.

# దహాన సంస్కారాలకు ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన కొమ్ము అనసూర్య అకాల మరణం చెందగా చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ దహాన సంస్కారాల కోసం పదివేల రూపాయల నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో అనసూర్య అనారోగ్యంగా ఉన్న సమయంలో ఆక్సిజన్ ట్రాన్సిలెట్ కోసం లక్ష విలువ గల మిషన్ కూడా ఇప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, పాల్గోన్నారు.

# వేములవాడలో ఆ ఇద్దరి నేతల మధ్య సయోధ్య కుదిరిందా...

- కొద్ది రోజులుగా ఉప్పు నిప్పుగా ఉన్న ఇద్దరు గులాబీ నేతలు ఒక్కటయ్యారా
- కెటిఆర్‌తో సమావేశమయ్యాక విబేధాలు మరిచారా
- ఇరు నేతల మధ్య కోల్డ్ వార్ ముగిసినట్లేనా
- అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా వీరి రాజకీయాలు నడుస్తాయా





వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నుంచి వరుసగా కొన్ని పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై కొనసాగుతున్న చెన్నమనేని రమేష్‌బాబుకు ఈ సారి చుక్కెదురు అయ్యింది. వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్‌లో తిరుగులేని నేతగా ఉన్న ఆయనకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ రాలేదు. చెన్నమనేనికి కాకుండా కొత్తగా వచ్చిన వ్యక్తికి టికెట్ కేటాయించడంతో ఇద్దరి మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. ఇన్ని రోజులు ఎడ మొహం, పెడమొహంగా ఉన్న ఇరువురు నేతలు తాజాగా జిల్లా మంత్రి కెటిఆర్ సమావేశం సందర్భంగా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎమ్మెల్యే రమేష్‌బాబుతోపాటు నియోజక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను మంత్రి పిలిచి హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా చెన్నమనేని రమేష్‌బాబు, బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావుల మధ్య నివురు గప్పిన నిప్పులా ఉన్న విబేధాల నేపథ్యంలో మంత్రితో చర్చించేందుకు ఎమ్మెల్యే, అతని అనుచరగణం హాజరయ్యారు. దీంతో రాబోయే రోజుల్లో వేములవాడ రాజకీయాల్లో కీలక పరిణామాలు జరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. కెటిఆర్‌తో 3గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చల్లో వీరిద్దరూ ఒకటయ్యారనే చర్చ జోరుగా సాగుతోంది.

తెలంగాణ ఏర్పడినప్పటికీ వేములవాడ సెగ్మెంట్ నుంచి చెన్నమనేని మాత్రమే బిఆర్ఎస్ పార్టీలో ప్రాతినిధ్యం వహిస్తూ కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అత్యంత ఆప్తుడుగా ఉన్న ఎమ్మెల్యే రమేష్‌బాబుకు వ్యతిరేకంగా పోటీగా రాలేదు. 2023 శాసన సభ ఎన్నికలకు ముందుగానే సొంత పార్టీ నుంచి మరో అభ్యర్థి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, తన ప్రచారాన్ని కొనసాగిస్తూ వచ్చాడు. కెసిఆర్ ఖరారు చేసిన టికెట్లలో ఎమ్మెల్యే చెన్నమనేనికి టికెట్ కేటాయించకపోవడం చలిమెడకు టికెట్ దక్కడంతో ఎమ్మెల్యే వర్గంలో వర్గంలో జీర్ణించుకోలేని రాజకీయాలు చోటు చేసుకున్నాయి. మరోవైపు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రజాప్రతినిధులంతా దాదాపు ఎమ్మెల్యే వైపే కొనసాగారు. ఎమ్మెల్యే జర్మనీ నుంచి వచ్చి హైదరాబాద్‌కే పరిమితమయి ఎలాంటి భరోసాలు ఇవ్వకపోవడంతో నియోజక వర్గంలోని కొంత మంది నేతలు మెల్లి మెల్లిగా చలిమెడ వైపు వెళ్లారు. ఈనేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తుండటంతో వర్గ పోరుకు చెక్ పెట్టే యోచనలో భాగంగానే కెటిఆర్ స్వయంగా రంగంలోకి దిగి ఎమ్మెల్యేను, ఆయన వర్గాన్ని కాపాడుకునేందుకు కొన్ని షరతులకు ఒప్పుకొని మళ్లీ చెన్నమనేని సారథ్యంలోనే ఉండేలా పార్టీ బాధ్యతలు అప్పజెప్పినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ క్రమంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వారి మధ్య ఉన్న విబేధాలను పక్కన పెట్టి చల్మెడ నెగ్గుకొచ్చేలా ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. చెన్నమనేనికి కేబినేట్లో హోదా కల్పిస్తూ పార్టీలో గౌరవాన్ని పెంచారు. అయినా చెన్నమనేని రమేష్, చల్మెడకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాడో లేదో అనే చర్చ నియోజక వర్గంలో జోరుగా జరుగుతుంది. సోమవారం ఎమ్మెల్యే నివాసంలోనే చలిమెడ మీడియా సమావేశం నిర్వహిస్తారని ప్రచారం జరుగుతుంది. ఎమ్మెల్యే రమేష్‌బాబును వ్యతిరేకించిన వర్గం చలిమెడతో తిరుగుతూ ఆయన బాధ్యతలను భుజాలపై మోస్తూ వచ్చారు. ఒక వేళ నిజంగానే చల్మెడ ఎమ్మెల్యే రమేష్ బాబు నివాసంకు వెళ్లి మీడియా సమావేశం నిర్వహిస్తే ఇన్నాళ్లు ఎమ్మెల్యే వైఖరిని వ్యతిరేకించిన నేతలు పార్టీలో కొనసాగుతూ వస్తారా ఇతర పార్టీల వైపు చూస్తారా అనే సందేహం అయితే ఉంది. ఏం జరుగుతుందో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే మరి.

# గణేష్ ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలి

## -మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్లో మానకొండూర్ పోలీస్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రతిష్టాపించిన గణేష్ మండపాలకు నిర్వహాకులు అనుమతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ మండలపాలను ప్రజలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై ఏర్పాటు చేయవద్దని సూచించారు. మసీదు, చర్చి, ఇతర మతస్తులకు ఉన్న ప్రదేశాలలో గణేష్ మండపాలను ప్రతీష్టంచవద్దని సూచించారు. గణేష్ మండలపానికి విద్యుత్ శాఖ అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపంలో ఏర్పాటుచేసే మైక్‌లో భక్తిపాటలు మాత్రమే వేయాలని, ఇతర మతాలను కించపరిచే విధంగా రాజకీయాలకు సంబంధించిన పాటలు వెయ్యవద్దని హెచ్చరించారు. మండపం వద్ద పేకాట, మధ్యం ఇతర అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలని తెలిపారు. ప్రతి మండపం వద్ద ఇద్దరు తప్పని సరిగా ఉండాలని, అందుబాటులో నీళ్లు ఇసుక ఉంచుకోవాలని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా నిర్వాహకులు చూసుకోవాలని అలాగే స్థానిక పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై భాస్కరచారి, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భారీ మానవహారం, ప్రతిజ్ఞ

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో స్వచ్ఛతా హిసేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులచే పరిశుభ్రత గురించి నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ తీశారు. అనంతరం బస్టాండు ఆవరణంలో భారీ మానవహారం నిర్వహించారు. స్వచ్ఛత ప్రతిజ్ఞలో భాగంగా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా భారతమాతకు సేవ చేయడం మన కర్తవ్యంగా భావించాలని, నేను పరిశుభ్రతకు కట్టుబడి ఉంటానని, దీని కోసం సమయం కెటాయిస్తానని, సంవత్సరానికి 100 గంటలు, అంటే వారానికి రెండు గంటల పాటు స్వచ్ఛంధంగా పరిశుభ్రత కోసం పని చేస్తానని, నేను బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయను, ఇతరులను కూడా చెత్తను వేయనివ్వనని, ఈ ధృడ విశ్వాసంతో గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తానని, స్వచ్ఛ భారత్ మిషన్‌కు నా వంతు సహకారంగా వ్యర్థాలను రెండు డస్ట్ బిన్‌లలో తడి చెత్తను ఆకుపచ్చ రంగు డస్ట్ బిన్‌లో, పొడి చెత్తను నీలం రంగు డస్ట్ బిన్‌లో వేరు చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానంటూ ప్రతి ఒక్కరు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, బిల్ కలెక్టర్ గొల్లపల్లి సత్యం, ఐకేపీ సీసీలు, మహిళా స్వశక్తి సంఘాల మహిళా ప్రతినిధులు, గ్రామపంచాయితీ సిబ్బంది, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వామోదిత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



# స్లాట్ బుకింగ్‌లో మీ సేవా కేంద్రాల చేతివాటం

## కేంద్రాలపై కరువైన అధికారుల నియంత్రణ

## ఎవ్వరికి వారు ఇష్టారాజ్యంగా దోపిడి

గంభీరావుపేట, ప్రభాతవార్త:




వివిధ ప్రభుత్వ పథకాలు ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు వేగంగా, సులువుగా, ఏలాంటి భారం కల్గకుండా సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలపై అధికారుల నియంత్రణ కరువయింది. స్లాట్ బుకింగ్‌లో గంభీరావుపేట మండలంలోని మీ సేవా కేంద్రాలు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఎవ్వరికి వారు తమ ఇష్టారాజ్యంగా దోపిడికి పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్లాట్ బుకింగ్‌లో ఒక్కొక్క మీ సేవా కేంద్రం నిర్వహకులు తమ ఇష్టమచ్చిన తీరులో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కో స్లాట్ బుకింగ్‌పై మీ సేవా కేంద్రాల నిర్వహకులు రూ. 500 నుండి, రూ. 1000 వరకు, కొన్ని మీ సేవా కేంద్రాలు అంతకు మించే వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. బ్యాంక్ నుండి ఏలాంటి రుణ సౌకర్యం పొందాలన్నా స్లాట్ బుకింగ్ తప్పని సరయి పలువురు రైతులు మీ సేవా కేంద్రాలకు వెళ్తుండగా ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్దంగా మీ సేవా కేంద్రాల నిర్వహకులు వారి నుండి భారిగా డబ్బులు దండుకుంటున్నారు. అధార్ అనుసంధానం, పేరుమార్పిడి, వివిధ రకాల ధృవీకరణ పత్రాలకు ప్రజలు మీ సేవా కేంద్రాలకు వెళ్తుండగా, వారి నుండి సైతం నిబంధనలకు విరుద్దంగా డబ్బులు వసూలు చేస్తున్నటు తెలుస్తుంది. అధార్ కార్డు తప్పు ఒప్పులు సరిచేయాలన్నా, అధార్ ప్రింట్‌ఆవుట్ తీయాలన్నా రూ. 50 నుండి 100 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రతీ మీ సేవా కేంద్రంలో ప్రభుత్వం ధరల పట్టిక ఏర్పాటు చేసినప్పటికి ఎక్కడ వాటిని అనుసరించి ప్రజల నుండి డబ్బులు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు. మీ సేవా కేంద్రాలకు వెళ్లకుండానే స్లాట్ బుక్ చేసుకునే వీలుండగా, ఆ విషయం కాస్తా ప్రజలకు తెలియక పోవడంతో మీ సేవా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే ఆసరగా వారు దండుకుంటున్నారు. కార్యాలయంలో పనిచేసే కొంతమంది రెవెన్యూ సిబ్బంది పలనా మీ సేవా కేంద్రానికి వెళ్లాలని సూచిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇకపోతే బంగ్లాదేశ్ దేశపు అమ్మాయికి మండల కేంద్రంలోని ఒక మీ సేవా కేంద్ర నిర్వహకులు ముందుగా లోకల్ సర్టిఫికెట్ సృష్టించడం, ఆ తదపరి అధార్‌కార్డు సృష్టించడం పాస్‌పోర్టు విచారణలో దొరికిపోయారు. దీనికి సంబంధించిన మీ సేవా కేంద్ర నిర్వాహకున్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు సైతం తరలించారు. ఏలాంటి అధారం లేకుండా ఆ దేశపు అమ్మాయికి రెవెన్యూ కార్యాలయం వారు వివాస ధృవీకరణ జారి చేయడం, ఆధార్ కార్డు సృషించడం తదితర అంంశాలపై పోలీస్ యంత్రాంగం ఇప్పటికి సీరియస్‌గానే విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. తీగ లాగితే డొంక్క కదిలినట్లు మీ సేవా కేంద్ర నిర్వాహకుని మూలంతో ఇందుకు సంబంధించిన కూపి ఒక్కొక్కటి లాగుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికి మీ సేవా కేంద్రాల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లోపించడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

### తహసీల్దార్ వివరణ

మీ సేవా కేంద్రాల చేతివాటంపై శనివారం స్థానిక తహసీల్దార్ లగిశెట్టి భూపతిని వివరణ కోరగా మీ సేవా కేంద్రాల నిర్వహకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న విషయం తనకు తెలియదన్నారు. నిబంధనల ప్రకారం స్లాట్ బుకింగ్ పేరిట ఎంత తీసుకోవాలో అంతే ప్రజల నుండి తీసుకోవాలని అధికంగా వసూలు చేయడం సరైన పద్దతి కాదన్నారు. అలా తీసుకోకుండా మీ సేవా కేంద్రాలకు తగిన ఆదేశాలు జారిచేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# 34మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం

మంథని - ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ విజన్‌కేర్ ఆధ్వర్యంలో మంథని మండలంలోని వివిధ గ్రామలకు చెందిన 34 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలను శనివారం విజయవంతంఆ పూర్తి చేసినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్‌సోసైటీ శాశ్వత సభ్యుడు లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రిలో వీరికి కంటి శస్త్ర చికిత్సలు చేసినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత రవాణా, భోజన వసతి కల్పించామని ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహాకరించిన రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ బుద్దార్థి సతీష్ కుమార్, లయన్ అబ్దుల్ వాసే, మారుతి, విజన్ ఐకేర్ నిర్వాహకులు శంషీర్



# అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి యాకయ్య

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల సాధనకోసం సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి అదేవిదంగా సమ్మె విరమనకు ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య అన్నారు. శనివారం మంథని పట్టణంలో అంగన్‌వాడీ ఉద్యోగులు రిలేనిరాహారదీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మెచేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అందుచేత రిలేనిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందన్నారు. వాఆరి న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేపట్టిన సమ్మెకు ప్రభుత వ్ం స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అంగన్‌వాడీ సమ్మెతో



గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బూడిద గణేష్, సందీప్,, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వజారాణి, సులోచన, బాగ్య,హరిత, రుక్మిణీ, కొండమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు కేటాయించాలి

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందించే బిసి బందు, దళిత బంధు, మైనార్టీ బంధు, గృహాలక్ష్మి పథకాలు అనర్హులకు అందుతున్నాయని అర్హులైన వారికి ఇవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ జిల్లా కార్యదర్శి గోటికార్ కిషన్ ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా అందించిన గృహాలక్ష్మి ప్రోసిడింగ్‌లో ఎక్కువ మంది అనర్హులే ఉన్నారని



ఆయన అన్నారు. ప్రభుత్వ ఆలోచన మేరకు మంథనిలో పథకాలు అందటం లేదని టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకే అవి దక్కుతునా న్నయని ఆయన అన్నారు. దళిత బందు టిఆర్ఎస్ నాయకులతో, ప్రబుత్వ ఉద్యోగస్తుల పిల్లలకు, ఆర్థికంగా ఉన్నవారికి ఇచ్చారని అదేవిధంగా స్వంత భవనాలు ఉన్నవారికి గృహాలక్ష్మి పథకం అందించారని ఆయన ఆరోపించారు. మంత్రి చేతుల మీదుగా అందుకున్న గృహాలక్ష్మి ప్రోసిడింగ్స్‌పైన విచారణ జరిపి అక్రమంగా లబ్దిపొందినవారిని తొలగించి అసలైన అర్హులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# మహాలక్ష్మి పథకానికి స్ఫూర్తి మంథని మహాలక్ష్మి అమ్మవారు

## - కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మహాలక్ష్మి పేరు

మంథని - ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే సంకల్ప ంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన మ్యానిఫెస్టోలో ప్రధానంగా మహిళలను ఆకట్టుకునే పథకంగా భావిస్తున్న మహాలక్ష్మి పథకానికి స్ఫూర్తి మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అద్మవారి దేవాలయం కావటం విశేషం. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఉండటంతో మంథని ప్రాంత ప్రజలతో పాటు భక్తులు కోరుకున్న కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరున్న మంథని మహాలక్ష్మి అమ్మవారిని స్పూర్తి_గా తీసుకుని మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు మహిళలకు మేలుచేసే పథకానికి మహాలక్ష్మి పేరుపెట్టారు. ఎంతో విశిష్టత కల్గిన మహాలక్ష్మి దేవాలయానికి మంథని ప్రాంతం నుండే కాకుండా దేశ విదేశాలనుండి అనేక మంది భక్తులు వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చే మహాలక్ష్మి



అమ్మవారిని స్పూర్తి_గా తీసుకుని కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ కార్డు పథకాల్లో మొదటిగా మహాలక్ష్మి పథకం కావటంతో మంథని ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్ట్ీ మ్యానిఫెస్టోలో మహాలక్ష్మి పథకానికి మంథని శ్రీమహాలక్ష్మి అమ్మవారు స్పూరిగా నిలవటం పట్ల మంథని నియోజకర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది.

# మైదంబండలో మెగా హెల్త్ క్యాంప్

## - 102 మందికి వైద్య పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సర్పంచ్ ఎర్రం శారద సదానందం సూచనల మేరకు మెగా హెల్త్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 102 మందికి వైద్య సేవలను అందించి, పరీక్షలు నిర్వహించారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధ పడుతున్నట్లుగా గుర్తించామని, వీరిలో కొందరి బ్లడ్ శాంపిల్స్ సేకరించి, ల్యాబ్‌కు పంపామని మండల వైద్యాధికారి తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలను పాటించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దీప్తి, హెచ్‌ఓ నర్సింహా రెడ్డి, పిహెచ్‌ఎన్ లలిత, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ కుమార్, సూపర్‌వైజర్లు పశుల శ్రీనివాస్, ఎఎన్ఎంలు శోభారాణి, పుష్పలత, ఆశాలు రాజేశ్వరీ, రజిత, శశి, కల్పన తదితరులున్నారు.



# మంథని వార్త



# మంథని అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటు అందించాలి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణంగా తోడ్పాటు అందించాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌ను జడ్పీ చైర్మన్ పుట్ట మదు కోరారు. శనివారం ప్రగతి భవన్‌లో ఆయన కెటిఆర్‌ను కలిసి అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని అందించారు. నియోజకవర్గంలో అఏక మందిపేదలు స్వంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్‌హయంలో ఇందిరమ్మ ఇండ్లపేరుతో అన్యాయం చేశారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గానికి మరో 1000గృహాలక్ష్మి ఇండ్లు మంజూరు చేయాలని అదేవిదంగా భూపాలపల్ల గ్రామంలో డిటిడబ్ల్యూఓ కార్యాలయంతో పాటు కమాన్‌పూర్‌లోని ఆదివరహాస్వామి దేవాలయానికి నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు.

# లక్ష వస్త్రం సమర్పించిన ఎంపిటిసి దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథునికి గ్రామ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దంపతులు లక్ష వస్త్రం (జంద్యం)ను శనివారం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుబిక్షంగా ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండి ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పుట్ట లింగ మ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో 5వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబా నికి నాయకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, గ్రామ వార్డు సభ్యులు షేరు రమేష్, చంచు రమేష్, రామగళ్ల రమేష్ పాల్గొన్నారు.



# సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ పాలకులు కాలేకపోతున్నాం

### బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపల్లి రాజు

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గంలో బహుజనుల సంఖ్య అధికంగా ఉన్న పాలకులుగా కాలేకపోతున్నామని, మంథనిలో అల్ప సంఖ్యలో ఉన్న ఒక సామాజిక వర్గం చేతిలో నియోజక వర్గం నలిగిపోయి, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని బహుజన ఐక్య సంఘం, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు భూపల్లి రాజు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో బహుజన ఐక్య సంఘం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులంతా ఒకే వేదిక మీద చేరి ఈ సారి బహుజన వాదాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖమ్మంపల్లి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంథని సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా కన్నం సత్యనారాయణ, కోశాధికారిగా అల్లం శంకర్, యూత్ అధ్యక్షులుగా



కర్రె ప్రశాంత్, కార్యదర్శిగా కొండ సదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఊట్ల శ్రీనివాస్, ఖమ్మంపల్లి ఎంపిటిసి అల్లం తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లంపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, అల్లం దినేష్, వార్డు మెంబర్ శ్రీనివాస్, వేల్పుల శ్రీశైలం, కూరాకుల ఓదెలు, ఉగ్గె మొగిలి, మంత్రి నర్సయ్య తదితరులున్నారు.

# కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నికల గడువు ముగియడంతో తక్షణం ఎన్నికలు నిర్వహించాలని కేశోరాం కార్మిక నాయకుడు కౌశిక హరి యాజమాన్యాన్ని కోరారు. శనివారం సాయంత్రం ఆయన కార్మికులతో కలిసి కంపెనీ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ గోవింద రావును కలిసి ఎన్నికలపై చర్చించారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగినటువంటి ప్రస్తుత కార్మిక సంఘం కాలపరిమితి ఇటీవల ముగిసిందని, కార్మికుల కోరిక మేరకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, కార్మికులు ఎన్నికలు కోరుకుంటున్నందున ఎన్నికలు నిర్వహించి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆయన గోవింద రావును కోరారు. అనంతరం ఆయన కంపెనీ ఆవరణలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ యాజమాన్యం ఎన్నికల నిర్వహణకు సానుకూలంగా స్పందించిందని, త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ప్రయత్నాలు చేపడుతామని హెచ్ఆర్ వైస్



ప్రెసిడెంట్ గోవింద రావు పేర్కొనడం జరిగిందని ఆయన కార్మికులకు వివరించారు. ఈ సమావేశంలో బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, పలువురు సీనియర్ కార్మికులు మాదాసు శ్రీనివాస్, కండె స్వామి, పెరుమాండ్ల రమేష్, సందవేని రాజయ్యతోపాటు అన్ని డిపార్ట్‌మెంట్లకు చెందిన కార్మికులు హాజరయ్యారు.

# పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### నాల్గవ రోజు కొనసాగిన మధ్యాహ్న భోజన నిర్వహకుల సమ్మె

ముత్తారం, ప్రభాతవార్త.

పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈవో ఆఫీస్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సర్క్యులర్ నెంబర్ 08/2023ను వెంటనే అమలు చేసి, పెంచిన బకాయిల వేతనాలను చెల్లించాలని, వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. కేరళ ప్రభుత్వం రోజుకు 600 రూపాయలు చెల్లిస్తున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం కూడా చెల్లించాలని, 100 మంది విద్యార్థులున్న పాఠశాలలో నలుగురు వంట మనుషులను నియమించి, పని చేసే పద్ధతిలో ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అలాగే 9, 10వ తరగతి విద్యార్థుల మెస్ బిల్లులను చెల్లించే పెరుగుతున్న వస్తువుల ధరలకు అనుకూలంగా కోడిగుడ్లు, గ్యాస్ ఇతర




నిత్యవసర వస్తువుల ధరల కనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, ప్రభుత్వం వంట సామాగ్రి, నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తామని హామీ ఇచ్చి నేటికి పంపిణీ చేయనందున వంట చేయలేకపోతున్నామని అన్నారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులను నివారించాలని అన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, సుల్తానాబాద్ మండల అధ్యక్షురాలు తోడేటి లావణ్య, జంగం లక్ష్మి, నూనెటి రాధమ్మ, భాగ్యలక్ష్మి, సిహెచ్.పద్మ, ఓదెల రమేష్ తదితరులున్నారు.

## .చెందోళి గ్రామంలో దొంగల భీభత్సం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చెందోళి గ్రామానికి చెందిన చేని సారయ్య భార్య ఆరోగ్యం బాగాలేనందున ఈనెల 21 గురువారం రోజున పగులు ఇంటికి తాళం వేసుకొని సారయ్య అతని భార్యను హాస్పిటల్ తీసుకెళ్లాడు.తిరిగి ఈనెల 23 శనివారం ఉదయం 10.30 గంటలకు ఇంటికి రాగా,సారయ్య ఇంట్లో లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు సారయ్య ఇంటి తాళం పగులగొట్టి ఇంటిలో నుండి బంగారం,వెండి ఆభరణాలు,నగదు ఎత్తుకెళ్లారని సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ తెలిపారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు, అన్నదానం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, మండల ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ముత్తారం మాజీ ఉప సర్పంచ్ కలవేన శ్రీనివాస్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, సీనియర్ నాయకులు అల్లం సంపత్, చల్ల సది, తమ్మిశెట్టి నవీన్, చల్ల కుమార్, రేపాల గట్టయ్య, చల్ల శంకర్, చింతల శ్రీను, చింతల ప్రశాంత్, చల్ల రాజు, బత్తుల నడిపి వెంకటి, చల్ల వెంకటి, చల్ల మల్లేష్, చల్ల రమేష్, చల్ల రాజయ్య, రేపాల కొమురయ్య, చల్ల ఓదెలు, చింతల కిరణ్, చల్ల నరేష్ తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్సీని కలిసిన రామగుండం తొలి మేయర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ శనివారం హైదరాబాద్ వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను, హైదరాబాద్ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియమించడంలో సహకరించినందుకు వారికి వేర్వేరుగా బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కొంకటి లక్ష్మినారాయణను అభినందిస్తూ, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్‌గా మంచి అవకాశం వచ్చిందని, హరిజన, గిరిజన సమాజ అభ్యున్నతికి, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, గణుమ్ముకుల తిరుపతి, 20వ కార్పొరేటర్ కన్నూరి సతీస్ కుమార్ ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త.



శాంతియుత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలను జరుపుకోవాలని డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రూరల్ గ్రామాల ప్రజా ప్రతినిధులు, వినాయక మండప నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. విగ్రహాలను తీసుకొని వచ్చే భక్తులు నగర పాలక సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో చెరువు సమీపంలోకి చిన్న పిల్లలను పంపకుండా, మండల నిర్వహకులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ, ఎస్ఐ, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మండల నిర్వహకులు పాల్గొన్నారు.

## నాగంపేటలో వ్యక్తి అదృశ్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన నెరేళ్ల అంజయ్య (56) రజక కులానికి చెందిన వ్యక్తి అదృశ్యమయినట్లు కుటుంభికులు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంజయ్య ఈ నెల 18వ తేదిన ఉదయం పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి మళ్లీ భయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి



రాలేదని పోలీస్‌లకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. ఫోన్ చేస్తే స్విచ్ఆఫ్ వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వ్యక్తి ఆచూకికై వెతుకుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# దళిత గిరిజన జర్నలిస్టులకు భద్రత కల్పించండి

- రక్షణ చట్టం చేయాలి - తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్
- రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ ఆలీకి వినతి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో దళిత గిరిజన జర్నలిస్టులపై అక్రమ కేసులు దాడులను అరికట్టాలని వారికి భద్రత కల్పించాలని కోరుతూ తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ శనివారం ఉదయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం హోంమంత్రిని తన చాంబర్లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ పత్రికలు టీవీ ఛానల్‌లో దళిత గిరిజన జర్నలిస్టులు పనిచేస్తున్నారని వార్తలు కవరు చేసే సమయాల్లో జర్నలిస్టులపై రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధుల నుండి దాడులు పెరుగుతున్నాయని అదేవిధంగా కొన్నిచోట్ల అవినీతి అక్రమాలకు సంబంధించిన వార్తలు రాసే వారిపై పోలీసుల ద్వారా అక్రమ కేసులు కూడా నమోదు అవుతున్నాయని మంత్రి మహమ్మద్ ఆలీ దృష్టికి తీసుకెళ్లారు.దళిత గిరిజన జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జర్నలిస్టులపై అక్రమ కేసులను నియంత్రించాలని జర్నలిస్టులపై అక్రమ కేసులను నియంత్రించాలని జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు.అదే విధంగా దళిత గిరిజన జర్నలిస్టుల దాడులకు సంబంధించిన ఒక రక్షణ చట్టం తీసుకురావాలని మంత్రిని కోరారు.అందుకు హోంమంత్రి సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు జరిగిన అక్రమ కేసులు నమోదైన మొదటగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని న్యాయం జరగకుంటే నా దృష్టికి తీసుకురావాలని తప్పకుండా దాడులను నియంత్రించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అన్ని విధాల అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేస్తుందని జర్నలిస్టులు మంచి ఉద్దేశ్యంతో వార్తలు రాయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# సోమవారం లోగా అన్ని దరఖాస్తు ఫారాలను క్లియర్ చేయాలి





- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా స్వీకరించిన 6,7,8 ఫారాలను సోమవారంలోగా క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా వచ్చిన ఫారం 6,7,8 ఓటర్ నమోదు, సవరణ దరఖాస్తుల పరిశీలనపై ఏఈఆర్‌ఓలు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫారం 6,7,8 ఫారాల పరిష్కారం, మోడల్ పోలింగ్ స్టేషన్‌ల వివరాలను, డూప్లికేట్ ఓటర్ల ఇంటింటా సర్వే రిపోర్టులపై మండలాల వారీగా సమీక్షించారు. ప్రత్యేక క్యాంపెన్‌లో మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఇప్పటివరకు ఎన్ని పరిష్కారం చేశారు, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నవి అని అడిగి తెలుసుకుఅన్నరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక క్యాంపియన్ ద్వారా స్వీకరించిన ఫారం 6,7,8 లను సోమవారంలోగా పరిష్కరం చేయాలని సూచించారు. ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డీఓలు కె.మహేశ్వర్, రాజు, జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్, ఏఓ, సుధాకర్, జిల్లా అధికారలు డిఆర్‌డిఏ శ్రీలత, డిడబ్ల్యూఓ, పిడి మెప్మా, బి.రవీందర్, డీపీ ఓ శ్రీధర్, జిఎం ఇండస్ట్రీస్ నవీన్‌కుమార్, డిటీడబ్లూయ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపులి పిల్ల తల్లి చెంతకు చేరిందా..?

- లేక అడవిలోకి వెళ్లిందా



**కోనరావుపేట,ప్రభాతవార్త:** చిరుతపులి పిల్ల తల్లి చెంతకు చేరిందా..లేక అడవిలోకి వెళ్లిందా.. కుక్కలు ఎత్తుకెళ్లాయా అనే అనుమానాలను కల్గిస్తున్నాయి. కోనరావుపేట మండల కేంద్రం శివారులోని డంపింగ్ యార్డ్‌లో ఒక చిరుతపులి పిల్ల కనిపించిన విషయం తెలిసిందే. ఆ చిరుతపులి పిల్లను తల్లి దగ్గరకు చేర్చేందుకు సిరిసిల్ల ఫారెస్ట్ అధికారులు ఉదయం నుంచి రాత్రి వరకు చర్యలు తీసుకున్నారు. అయితే ఎక్కడైతే పిల్లను వదిలి చిరుతపులి వెళ్లిందో, అక్కడే పిల్లను వదిలి, ఫారెస్ట్ అధికారులు అటువైపు మనుషుల అలికిడి లేకుండా చర్యలు చేపట్టారు. రాత్రి సమయంలో ఒక్కసారి చిరుతపులి అక్కడికి వచ్చే ప్రయత్నం చేసినప్పటికి, వాహనాల శబ్ధాలతో తిరిగి అడివిలోకి వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అదే చిరుతపులి తిరిగి రాత్రి 12 గంటల నుంచి 1 గంట మధ్య వచ్చి, పిల్లను తీసుకవెళ్లినట్లు అధికారులు చెబుతున్నప్పటికి, నమ్మశక్యం కలుగుట లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిరుతపులి పిల్లను ఉంచిన ప్రదేశంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నప్పటికి, ఇప్పటి వరకు ఫోటోలను విడుదల చేయకపోవడం పై పలు అనుమానం కలుగుతుంది. ప్రత్యక్షంగా పిల్లను తల్లి చిరుత తీసుకవెళ్లుతున్నప్పటికి ఎవరూ లేకపోవడం అనుమానం కలుగుతుంది. ఒక వేళ కుక్కలు ఎత్తుకెళ్లాయానే అనుమానాలను కోనరావుపేట,శివంగాలపల్లి ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో చిరుతల సంచారం ఉన్నప్పటికి, మరో రెండు పిల్లలకు చిరుత జన్మనిచ్చినప్పటికి, ఒక పిల్లను తీసుకవెళ్లి, మరో పిల్లను తీసుకవెళ్లే క్రమంలో ప్రజల కంట పడింది. దానిని తల్లి చిరుత దగ్గరకు చేర్చేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించాయా లేవా అనే అనుమానాలను రెక్కిస్తున్నాయి. ఒక వేళా తల్లి చిరుత దగ్గర చేరితే సంతోషించ దగ్గ విషయమే అయినప్పటికి, ఒక వేళా తల్లి చెంతకు చేరకుండా, అటవీ జంతువులు, కుక్కలకు చిక్కితే విషాదకారమే. ఈ విషయమై సిరిసిల్ల ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావును వివరణ కోరగా ఉదయం నుంచి రాత్రి వరకు చిరుతపులి పిల్లను సంరక్షిస్తూ, తల్లి దగ్గరకు చేర్చే ప్రక్రియ చేపట్టామన్నారు. రాత్రి సమయంలో ఒక్కసారి వచ్చి అలజడిని విని తిరిగి వెళ్లిపోయింది. తిరిగి రాత్రి 12 గంటల నుంచి 1 గంటల మద్య వచ్చి పిల్లను తీసుకవెళ్లినట్లు తమ సిబ్బంది తెలిపారని అన్నారు. నాలుగు గంటలకు తల్లి చెంతకు వెళ్లిందని నిర్థారించుకోని సిబ్బంది తిరిగి వచ్చారని అన్నారు. కాగా పిల్ల ఫోటోలను ఎక్స్‌పర్ట్‌ను పంపించగా జంగిలి క్యాట్ పిల్ల అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- బాధ్యత ఓటుహక్కును వినియోగించుకోవాలి
- 18 సంవత్సరాలు నిండబోతున్న వారు ధరఖాస్తు చేసుకోవచ్చు
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు నైతిక బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శనివారం రోజున సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో వివిధ విద్యాసంస్థల విద్యార్ధులకు ప్రదర్శనలు,పద్య,పాట,వ్యాస రచన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యకలాపాలలో భాగంగా భవిష్యత్ ఓటర్లు,యంగ్ ఓటర్లకు నాటక ప్రదర్శక పోటీలను నిర్వహించి,ఎంపిక అయిన వారిని రాష్ట్రస్థాయిలో ప్రదర్శనలు ప్రదర్శించడానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు,స్కిట్‌లో 16,పాటల్లో 16,పద్యంలో 16 టీంలు పాల్గొని ప్రదర్శించారు.ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు వినియోగించుకునే విధంగా పలు విధాలుగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జనవరి 1 ఏప్రిల్,ఆగస్టు 1,అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు వచ్చే యువత వారి పేర్లను ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6లో వివరాలు సమర్పించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల నేపథ్యంలో భారత ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు దినంగా ప్రకటిస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ముసలి వాళ్లుకూడా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారని,పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం కొంత మేర తక్కువగా ఉంటుందని,పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా యువత వివరించాలని సూచించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై కూడా విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించుకోవాలని అన్నారు.ఓటు హక్కు వినియోగించుకునే వారు వారి ఓటు ఎవరికీ వెళ్లింది అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఎన్నికల కమీషన్ వివిప్యాట్ ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్ తరాల వారు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు.18 ఏళ్ల నిండబోతున్న వారు కూడా ఓటు హక్కు కల్పించుకునేందుకు జాబితాలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి స్వీప్ నోడల్ అధికారి లక్ష్మినారాయణ,జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి నరేష్,జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయి బాబా, ప్రిన్సిపల్ అశోక్,వివిధ శాఖల అధికారులు,విద్యాసంస్థల అది. కారులు, సిబ్బంది,పాఠశాల,కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర క్యాబినేట్ మహిళ బిల్లు ఆమోదం తెలపడంలో కీలకపాత్ర పోషించిన భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

